సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 21 జూన్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 239
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ ఏకాదశి రా. 1.39, అశ్విని సా.5.36 వర్జ్యం మ.1.52 నుంచి 3.21 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.00 వరకు దుర్ముహూర్తం ఉ.5.28 నుంచి 7.12 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 1,046 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 319 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.59

## విశాఖపై మూడో నేత్రం



2లో

- 1200 కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ
- 9000 మంది పోలీసుల మోహరింపు
- 26 కిలోమీటర్ల పరిధిలో స్ట్రీట్ లైట్లు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, బారికేడ్లు, రహదారిపై మ్యాట్‌లు, శిక్షకులకు వేదికలు
- వర్షం పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

వివరాలు-2లో




## ప్రజాసేవతోనే
# ప్రశాంతత

- సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వ విధానం
- బిహార్‌ను లైసెన్స్ రాజ్ సుదీర్ఘ కాలం ఉంచిన విధానం వారిది
- మన దేశం గరీబీ హఠావో నినాదాలను చాలాసార్లు ఇచ్చారు కానీ చేతలు శూన్యం
- కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై విమర్శల వర్షం
- బిహార్‌లో రూ.10,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



## యోగా ఘట్టానికి ముస్తాబైన
# సాగరతీరం



- నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- గిన్నీస్ రికార్డు లక్ష్యంగా లక్షలాదిమందితో యోగాభ్యాసన
- హాజరుకానున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు
- ఉదయం 6.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం

శరీరం, ఆత్మల కలయిక యోగా. దేహాన్ని చైతన్యపరిచి, మనసుకు ఉత్తేజాన్ని కల్గించేది యోగా. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రాచీన విద్య పరమావధి. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహా ప్రదర్శనకు సాగర నగరం సిద్ధమయ్యింది. రాష్ట్రంలో మే 21న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సామాన్యుల చెంతకు దరిచేర్చడమే లక్ష్యంగా నెల రోజులపాటు వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో యోగా శిక్షణ పూర్తయ్యింది.

## ఆపరేషన్ సిందూర్ వాస్తవమే



- రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ
- సౌదీ అరేబియా కాల్పుల విరమణ కోసం మధ్యవర్తిత్వం
- ఇందులో అమెరికా పాత్ర ఉండటం హాస్యాస్పదం
- పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్

6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## అర్చకుల
# జీవితాల్లో ఆశలు

- 18 మంది ఉద్యోగులకు అర్చక సంక్షేమ నిధి ట్రస్టు ద్వారా గ్యాట్యుటీ, మెడికల్ సాయం చెల్లింపు
- రూ. 32 లక్షల చెక్కును అర్చక, ఉద్యోగులకు అందజేసిన మంత్రి
- రిటైర్ ఉద్యోగులను సన్మానించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



3లో

## సామాజిక న్యాయానికి
# తెలంగాణ ఆర్థిక శక్తి

- తెలంగాణ అభివృద్ధి నమూనా
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



3లో

ఆర్థికాభివృ‌ద్ధికి మానవీయత జోడిస్తూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని రచిస్తోంది, సామాజిక న్యాయాన్ని పునాదిగా చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించేందుకు కట్టుబడినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సు, అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాటు సామాజిక, పర్యావరణ బాధ్యతలను పాటిస్తూ అభివృద్ధిలో నూతన మోడల్‌ను అందిస్తోంది.

## ప్రపంచం చూపు
# వైజాగ్ వైపు

- 25 వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్
- మోడీకి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్
- చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి వచ్చాను
- విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేష్

ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు అని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిందని, ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



6లో

## అంతా ఇంతే!




ట్రంప్‌కు నమస్కారాలు కాదు, సూర్యనమస్కారాలు చేస్తున్నాడు

## బర్లీ రైతులకు బాసటగా
# కూటమి సర్కార్



2లో

- రైతులు కుటుంబాల్లో ఆనంద వేడుకలు
- రైతు సమస్యను బాధ్యతగా తీసుకున్న ప్రభుత్వం
- ధర లేక కొనుగోలు చేయక అలజడిలో రైతులు
- సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి
- మంత్రి అచ్చెన్న కొండంత సాయం

## సుశిక్షితులైన సైనికులుగా తయారు చేస్తాం

- తెలంగాణ పోలీస్ అకాడెమీలో 53 మంది బ్రాస్ బ్యాండ్ బిగులర్ (వెలిడిక్షన్) పోలీస్ శిక్షణ
- ముగింపు కార్యక్రమంలో డిజిపి డాక్టర్ జితేందర్



3లో

## తెలంగాణలో బీజేపీ వైపు
# ప్రజల మెరుగైన స్పందన

భారతీయ జనతా పార్టీ చేపట్టిన గ్రామ స్థాయి కార్యక్రమాలకు తెలంగాణలో మంచి స్పందన లభించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా సాగాయని ఆయన వివరించారు. భజనలతో ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో కార్యకర్తలు చిన్న చిన్న సభలు, వర్క్‌షాపులు నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కలిగించారని కిషన్ రెడ్డి ప్రశంసించారు.



3లో

## ఇంగ్లీష్‌తోనే
# సాధికారత

- దాన్ని నేర్చుకోవడం 'సిగ్గు చేటు' కాదు
- ప్రతి బిడ్డకు ఆంగ్లం నేర్పించాల్సిందే
- అమిత్ షా వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ కౌంటర్

'ఇంగ్లీష్ మాట్లాడేవాళ్లు సిగ్గుపడే రోజు వస్తుంది' అని కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేరుగా కౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్ ద్వారా పేదలకు 'సాధికారత' కలుగుతుందని, అదేమీ 'సిగ్గు పడాల్సిన విషయం కాదు' అని అన్నారు. ఇంగ్లీష్ను ప్రతి బిడ్డకు నేర్పించాలని స్పష్టం చేశారు. 'పేద పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్లు కోరుకోవడం లేదు. ఎందుకంటే పేదలు ఇంగ్లీష్ నేర్చుకుని పాలకులను ప్రశ్నించడం, ముందుకు సాగడం, సమానత్వం పొందడం వారికి ఇష్టం లేదు.'



6లో




# ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంలో మీడియా కీలక పాత్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఎన్నికలు కీలక పాత్ర వహిస్తాయని, అటు వంటి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా కీలక పాత్ర వహిస్తుందని భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్ పేర్కొన్నారు. ప్రాంతీయ స్థాయిలో భారత ఎన్నికల సంఘం కమ్యునికేషన్ ప్రభావాన్ని, పరిధిని పెంచడం ద్వారా ఓటర్లను చైతన్య పర్చడంలో ప్రాంతీయ మీడియా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా ప్రతినిధులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి పవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన 23 నూతన కార్యక్రమాలు, ఓటర్లు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బందికి కల్పిస్తున్న సదుపాయాలు, ప్రక్రియాత్మక సంస్కర్ణలు, చట్టపరమైన చర్యలు, ఇ.సి.ఐ. నూతన ఆవిష్కరణలు మరియు వనరులను వివరించారు. ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాల్లో భాగంగా దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉప ఎన్నికలకు ముందు ప్రత్యేక సార్వత్రిక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఓటర్ సమాచార స్లిప్‌లు మరింత ఉపయోగకరంగా మారనున్నాయని, ఓటర్ సీరియల్ నంబర్ మరియు పార్ట్ నంబర్‌ను స్పష్టంగా చూపించనున్నామన్నారు. మరణాల నమోదుకు సంబంధించిన డేటాను డేటాబేస్ నుండి సేకరించి, ధృవీకరణ తర్వాత ఓటరు జాబితాలో మార్పులు చేయడం జరుగుతుందన్నారు. ఒక్క పోలింగ్ కేంద్రానికి గరిష్ఠంగా 1200 ఓటర్లకే అనుమతి నిస్తున్నామని, ఓటర్లకు మొబైల్ డిపాజిట్ సదుపాయాన్ని, అపార్టుమెంట్లు/కాలనీల్లో అదనపు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అద్భుత యోగా ఘట్టానికి ముస్తాబైన సాగరతీరం

**● నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ● గిన్నీస్ రికార్డు లక్ష్యంగా లక్షలాదిమందితో యోగాభ్యాసన ● హాజరుకానున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు ● ఉదయం 6.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం**

విశాఖపట్నం, జూన్ 20 : శరీరం, ఆత్మల కలయిక యోగా. దేహాన్ని చైతన్యపరిచి, మనసుకు ఉత్తేజాన్ని కల్గించేది యోగా. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రాచీన విద్య పరమావధి. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహా ప్రదర్శనకు సాగర నగరం సిద్ధమయ్యింది. రాష్ట్రంలో మే 21న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సామాన్యుల చెంతకు దరిచేర్చడమే లక్ష్యంగా నెల రోజులపాటు వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో యోగా శిక్షణ పూర్తయ్యింది. యోగాంధ్ర చివరిరోజు కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ప్రదేశాల్లో యోగా ప్రదర్శన జరుగుతుంది. దీనిలో భాగంగా విశాఖపట్నం సముద్ర తీరంలో గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సుమారు 5 లక్షలమందితో శనివారం యోగా ప్రదర్శన నిర్వహించేందుకు ప్రభుత్వం యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మెగా కార్యక్రమంలో మన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తరలివచ్చే జనమంతా భాగస్వాములు కానున్నారు.



**ప్రదర్శనకు భారీ ఏర్పాట్లు**

విశాఖ సముద్ర తీరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశారు. బీచ్రోడ్డులోని కాళీమాత ఆలయం నుంచి భీమునిపట్టణం వరకు మొత్తం 26 కిలోమీటర్ల మేర యోగాభ్యాస ప్రదర్శనను నిర్వహిస్తారు. దీనికోసం మొత్తం 326 కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో కంపార్ట్మెంట్కు గెజిటెడ్ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించారు. ప్రతి కంపార్ట్మెంట్లో యోగా శిక్షకులు, ముగ్గురు ప్రదర్శకులు, పదిమంది వాలంటీర్లు, ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్, పోలీసు అధికారి, గిన్నీస్ రికార్డు నమోదు కోసం కంపార్ట్మెంట్కు 10 మంది చొప్పున మొత్తం 4,600 మంది ప్రతినిధులు, ఫుడ్ ఇన్చార్జి ఒకరు, ఇద్దరు సూపర్వైజర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, నలుగురు పారిశుధ్య పనివారు ఉంటారు. యోగా ప్రదర్శకులు 1,438 మంది, శిక్షకులు 907 మంది ఈ కంపార్ట్మెంట్లలో సిద్ధంగా ఉంటారు. మొత్తం 4,280 మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా 35 మంది పాములు పట్టేవారితో పాటు పెద్ద సంఖ్యలో గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. పర్యవేక్షణకు డిప్యూటీ కలెక్టర్లతో పాటు, అఖిల భారత అధికారులు సైతం బాధ్యత తీసుకున్నారు.

ప్రతీ కంపార్ట్మెంట్లో తాగునీరు, 100 మందికి ఒకటి చొప్పున మరుగుదొడ్లు, స్ట్రెచర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, స్నాక్స్ బాక్సులు సిద్ధంగా ఉంటాయి. ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ ఒక్కరికీ యోగా మేట్, టి షర్ట్ పంపిణీ చేస్తారు. యోగా ప్రదర్శన అనంతరం సాధనకులు వీటిని తీసుకువెళ్లిపోవచ్చు. కంపార్ట్మెంట్లో ప్రవేశించడానికి, బయటకు వెళ్లేందుకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. అందరికీ కనిపించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేశారు. కొన్ని ప్రదేశాల్లో విష పురుగులు చేరకుండా మూడుసార్లు క్రిమిసంహారక మందులను పిచికారీ చేసి, కంపార్ట్మెంట్లను సిద్ధం చేశారు. అవసరమైన అత్యవసర మందులు, 104 వాహనాలతో పాటు ప్రతీ ఐదు కిలోమీటర్లకు ఒక 5 పడకల ఆసుపత్రిని సిద్ధం చేశారు. మొత్తం 326 వైఫై పాయింట్స్, 335 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అధికారులను, ప్రజలను వేదికల వద్దకు తరలించడానికి మొత్తం 9,995 వాహనాలను వినియోగిస్తున్నారు. వీటిలో 7,295 బస్సులు, 2,500 ఆటోలు, 200 మేక్సీ క్యాబ్లు ఉన్నాయి. మొత్తం 75 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. అభ్యాసకులను ఏ కంపార్ట్మెంట్ వద్ద దించారో, అక్కడే వారిని తిరిగి వాహనంలోకి ఎక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతీ కంపార్ట్మెంట్కు బస్సులను సైతం మ్యాపింగ్ చేశారు. మొత్తం 10,000 మంది పోలీసులు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.



# బర్లీ రైతులకు బాసటగా కూటమి సర్కార్



**● రైతులు కుటుంబాల్లో ఆనంద వేడుకలు ● రైతు సమస్యను బాధ్యతగా తీసుకున్న ప్రభుత్వం ● ధర లేక కొనుగోలు చేయక అలజడిలో రైతులు ● రైతుల ఆందోళనతో కలత చెందినసాంబన్న ● సమీక్ష నిర్వహించినా తీరు మారని కంపెనీలు ● సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి ● సీఎం అధ్యక్షతన మూడుసార్లు క్యాబినెట్ భేటీ ● మంత్రి అచ్చెన్నాయుడు కొండంత సాయం**

పొగాకు సాగు.. ఏళ్లుగా ఇదే వారి జీవనాధారం. ఆరుగాలం శ్రమించి.. వేలాది ఎకరాల్లో పండించి.. తీరా పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోతే.. గిట్టుబాటు కాకపోతే.. మధ్యవర్తులు నిలువునా ముంచేస్తే.. ఆ బాధ వర్ణనాతీతం. కుటుంబాన్ని పోషించుకోలేక.. కష్టాన్ని రోడ్డుపై వదిలేయలేక.. వచ్చిందే చాలనుకునేవారు కొందరైతే.. ఆవేదనతో ఆత్మహత్యలకు పాల్పడేవారు మరికొందరు. ఇలా దిక్కుతోచని స్థితిలో ఉన్న వేలాది రైతన్నల దీనావస్తను చూసి చలించిపోయిందో హృదయం. వారికి అండగా నిలవాలని పరితపించింది. తన సంకల్పబలంతో ప్రభుత్వాన్ని కదిలించింది. పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనాలన్న సంచలన నిర్ణయానికి కారణమైంది. పేదోడి కష్టం తెలిసిన ఆ సున్నిత హృదయం పేరే.. ఏలూరి సాంబశివరావు. దశాబ్దాలుగా పర్చూరు ఎమ్మెల్యే గా కొనసాగుతున్న ఆయనకు.. అక్కడి రైతుల కష్టం తెలుసు.. బర్లీ కొనుగోళ్లలో దళారులు చేస్తున్న మోసం తెలుసు.. అమాయక రైతుల ఆవేదనా తెలుసు. అందుకే.. కూటమి ప్రభుత్వం రాగానే.. రైతులను ఆదుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు, వ్యవసాయ శాఖ మాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు స్నేహ హస్తం... అధికారుల సహకారంతో సాధించారు.. ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని అన్నదాతలకు అండగా నిలిచేలా సంచలన చరిత్రకు శ్రీకారం చుట్టారు.. వేలాది కుటుంబాల్లో ఆనందం నింపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అన్నదాతలకు బాసటగా నిలుస్తుంది. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా బర్లి కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రేడ్ వన్ 12000 వేలు, గ్రేడ్ 2 6 వేల చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా పర్చూరు మార్కెట్ యార్డ్ తో పాటు పలుచోట్ల నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టింది. దీంతో సుమారు 70 వేల ఎకరాలలో 60 మిలియన్ల పొగాకు పంటకు సరైన ధర లభించనుంది. ప్రైవేటు కంపెనీలు కొనుగోలు చేయక, సరైన ధర లేక రైతులు , అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి రైతులు పడుతున్న ఇబ్బందులకు

**చంద్రన్న ను ఒప్పించి... బర్లీ రైతుకు అండగా :** నల్లబర్లీ రైతులు దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. కంపెనీలు కొనుగోలుకు ముందుకు రాక...సరైన ధర లేక,పంట నిల్వ చేయలేక రైతులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని వివరించారు. రైతుల కష్టాలకు చెలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ లను సమస్య పరిష్కరించేలా చొరవ చూపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు సమస్యలపై ముఖాముఖి నిర్వహించారు. పంటల పరిస్థితిని స్వయంగా చూసి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితిని వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావులు ముఖ్యమంత్రి కి నివేదించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి రైతు కష్టాలను కంపెనీల తీరును నేరుగా ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. పలుమార్లు క్యాబినెట్ భేటీ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను ఆదుకునేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు ప్రారంభించింది. రైతులను ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఒప్పించి అన్నదాతలకు సాంబన్న అండగా నిలిచాడు. అన్నదాతల ఆప్తుడిగా రైతులకు అనునిత్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాసటగా నిలిచారు.

**రైతు కుటుంబాల్లో సంబరం :** తీవ్ర అలజడి ఆందోళనలో ఉన్న బర్లీ రైతులకు ప్రభుత్వం కొండంత అండగా నిలవడంతో కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. కంపెనీలు కనికరించుక... ధర పతనం కావడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వమే నేరుగా రైతుల చెంతకు వచ్చి పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంత్రి అచ్చెన్న కు అన్నదాతల ఆప్తమిత్రుడు సాంబన్నకు సోదరులు చరిత్రలో ఎక్కడా లేని విధంగా చైతన్య రథాలతో, పూల వర్షంతో బాణాసంచా కాలుస్తూ... కదం తొక్కుతూ సంఘీభావాన్ని ప్రకటించారు.




# ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు

**● ఉపాధి అవకాశాలు అధికంగా కల్పించే సంస్థలకు తక్కువ ధరకు భూములు ● గుజరాత్ బాటలో ఏపీ ● రూ.1500 కోట్లతో కాగ్నిజెంట్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని ఆ సిటీలో దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తన క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. రూ.1500 కోట్లతో ఈ క్యాంపస్ నిర్మించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందట. రూ.1 కన్నా తక్కువకే ఐటీ కంపెనీకి ల్యాండ్ కేటాయిస్తోందట. ఏపీ మంత్రి నారా లోకేష్ దోవోస్ పర్యటనలోనే ఐటీ కంపెనీపై ఒప్పందం జరిగినట్లు సమాచారం. ఐటీ క్యాంపస్ ఏర్పాటు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తమ క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది. ఇందుకు కావాల్సిన భూమిని నామమాత్రపు ధరతోనే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నంలో రూ. 1,500 కోట్లతో క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి కాగ్నిజెంట్ కంపెనీకి ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా ఎనిమిదేళ్లలో 8,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా. కాగ్నిజెంట్ 2029 మార్చి నాటికి కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుందట. విశాఖపట్నం ఐటీ హబ్‌గా ఎదుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేవలం 99 పైసలకే భూమిని పొందినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విశాఖపట్నంలో రూ. 1,582 కోట్ల ఐటీ క్యాంపస్‌ను నిర్మించనుంది. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని 'కాపులుప్పాడ'లో 21.31 ఎకరాల భూమిని కాగ్నిజెంట్ కోరగా.. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు ధరకే కేటాయించినట్లు సమాచారం. విశాఖపట్నాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారు. ఇందులో భాగంగానే కాగ్నిజెంట్‌ను విశాఖకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. కాగ్నిజెంట్ 2029 మార్చి నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ సమాచార సాంకేతిక, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కొద్ది రోజుల క్రితం రాష్ట్రంలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తుందని చెప్పారు. ఆ విషయంలో మరింత పురోగతి సాధించినట్లు తాజాగా వెల్లడవుతోంది. ప్రపంచ ఆర్థిక వేదిక కోసం దావోస్‌లో జరిగిన సమావేశంలో నారా లోకేష్ కాగ్నిజెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్ రవి కుమార్‌ను కలిసి విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. 'కాగ్నిజెంట్ కాపులుప్పాడలో 21.31 ఎకరాల భూమిని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద కోరింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 99 పైసల నామమాత్రపు రేటుకు భూమిని కేటాయిస్తుంది.' అని ఒక అధికారి పేర్కొన్నారు. విశాఖపట్నం ఐటీ హబ్‌గా మారుతోంది.

దేశీయ అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్‌కు విషయంలో ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో టీసీఎస్ ఏర్పాటు కోసం ఏకంగా 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకే కేటాయించేందుకు నిర్ణయించింది. సంవత్సరానికి కేవలం 99 పైసల లీజు ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు 99 పైసలకే భూమి కేటాయించిన విధానాన్నే ఏపీ సర్కార్ అనుసరించినట్లు తెలుస్తోంది.

# విశాఖపై మూడో నేత్రం



**● 1200 కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ ● 9000 మంది పోలీసుల మోహరింపు ● 26 కిలోమీటర్ల పరిధిలో స్ట్రీట్ లైట్లు, ఎల్ఈడీ స్క్రీన్‌లు, బారికేడ్లు, రహదారిపై మ్యాట్‌లు, శిక్షకులకు వేదికలు ● వర్షం పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. దాదాపు ఐదు లక్షల మందితో యోగాసనాలు వేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు, సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ చేస్తున్నారు. ఒకవేళ వర్షం కురిసినా కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు చేశామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని రాకతో వైజాగ్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం సాయంత్రమే విశాఖకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో ఒకేచోట 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచే కార్యక్రమం మొదలు కానుంది. దాదాపు 15 వేల మంది ఆర్కే బీచ్ వద్ద యోగాసనాలు వేసే కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు కార్యక్రమం వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా రికార్డు స్థాయిలో ఒకేచోట మూడు నుంచి ఐదు లక్షల మంది యోగాసనాలు వేసేలా అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. యోగాంధ్ర నిర్వహణ ప్రాంతం మొత్తం సీసీకెమెరాల పర్యవేక్షణలో ఉన్నట్లు మంత్రి అనిత వెల్లడించారు. 1200 కెమెరాలు, డ్రోన్లతో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కంట్రోమ్ రూమ్‌లో సీనియర్ ఐపీఎస్‌లు పర్యవేక్షిస్తారన్నారు. ఇక నగరంలో 9000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పరిధిలో స్ట్రీట్ల లైట్లు, ఎల్ఈడీ స్క్రీన్‌లు, బారికేడ్లు, రహదారిపై మ్యాట్‌లు, శిక్షకులకు వేదికలు ఇలా సర్వం సిద్ధం చేస్తున్నామని మంత్రి అనిత తెలిపారు. ప్రజలు గందరగోళానికి గురికాకుండా క్యూఆర్ కోడ్‌తో కూడిన సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు.

వర్షం వస్తే ప్రత్యామ్నాయ మార్గాలు.

యోగాంధ్ర కార్యక్రమానికి దాదాపు 9000 బస్సులు వస్తాయని అంచనా. దీంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. గత రెండజులుగా ట్రాఫిక్ మళ్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పోలీసులు ప్రజలకు తెలియజేస్తున్నారు. యోగా చేసే ప్రాంతంలో పాములు వంటివి వచ్చే అవకాశం ఉన్నందున కెమికల్స్ స్ప్రే చేశారు. స్నేక్ క్యాచర్లను కూడా పిలిపించాం. ప్రతి ఐదు కిలో మీటర్లకు ఒక మెడికల్ పాయింట్‌ను పెట్టాం. అంబులెన్స్, ఫైర్ టీమ్‌తో పాటు మెడికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. ఇక ఇక్కడికి వచ్చిన వారు సముద్రంవైపు వెళ్లకుండా అటువైపు కోస్ట్ గార్డుల బృందాలను కూడా మోహరించాం. ఒకవేళ వర్షం వాటి వల్ల ఏమైనా ఇబ్బందులు ఎదురైనా.. వాటికోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేశాం. అందుకోసం వర్షం పడితే కార్యక్రమాన్ని కొనసాగించేందుకు వీలుగా ఆంధ్ర వర్సిటీలో ప్రత్యామ్నాయ వేదిక సిద్ధం చేశాం. అని అనిత పేర్కొన్నారు.

## కూటమి చేస్తున్న మంచిని చూసి
# వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ తాను అధికారంలోకి వస్తే అందరికీ అమ్మఒడి ఇస్తానని చెప్పి ఇవ్వలేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద సూర్య ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం అందరికి ఇచ్చాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఖతాల్లో నగదు జమ చేశాం.. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందం, సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ పథకం నిర్విరామంగా అమలైతే తమకు పుట్టగతులు ఉండవని గ్రహించిన జగన్ రెడ్డి. తన రౌడీమూకలు, గంజాయి మూకలతో పరామర్శల పేరుతో తిరుగుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తల్లికి వందనంతో జరిగిన లబ్ధిని, యోగా మహాసంగమం కార్యక్రమాలను పక్కదోవ పట్టించాలనే జగన్ ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నాడని చెప్పారు. అంతే కాకుండా తిరుమల మీద నిత్యం ఏదో ఒక అబాండాలు వేస్తూ వైసీపీ నేతలు ఇంకా పాపం మూట కట్టుకుంటున్నారు. రాష్ట్రం పురోగతి సాధించడం జగన్ కు ఇష్టంలేదు. భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలి. తాను చైర్మన్ గా ఉన్న తాళిబొట్ల కోసం టన్నుల కొద్ది బంగారాన్ని బొంబాయికి తీసుకెళ్లి అక్కడ కరిగించి ఎంత కొట్టేశారో కరుణాకర్ రెడ్డే చెప్పాలి. తరుగు, మరుగు పేరుతో ఎంత మరుగుపరచారో తెలపాలి. దేవుడి సొమ్మును కూడా వైసీపీ ఈ వైసీపీ నేతలు ఇష్టానుసారంగా దోచుకున్నారు. వైవీ సుబ్బారెడ్డి అయితే ఆ దేవదేవుని ప్రసాదాన్ని ఓ స్వీట్ షాపులో అమ్మకానికి పెట్టి కోట్లాదిమంది భక్తులు, హింధూవుల మనోభావాలు దెబ్బతీశారు. టికెట్లు అమ్ముకొని సొమ్ములు చేసుకున్నారు. తిరుమల గదుల్లో మీ పోస్టర్లు అంటించుకున్నారు. వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారికి చెందిన రూ.2 కోట్ల విలువైన తలనీలాలను మొదట మయన్మార్, అక్కడి నుంచి థాయ్ ల్యాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలిస్తుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్నారు.

# విశాఖకు మరో ఐటీ దిగ్గజం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగానికి ఊతమిచ్చే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ కాగ్నిజెంట్ టెక్ సొల్యూషన్స్, విశాఖపట్నంలో తమ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతోంది. విశాఖపట్నంలో ఐ టీ కార్యకలాపాలను విస్తరించాలనే ఉద్దేశ్యంతో కాగ్నిజెంట్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ తో కంపెనీ ప్రతినిధులు సమావేశమై తమ ప్రణాళికలను వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 1,582 కోట్ల రూపాయల భారీ పెట్టుబడి పెట్టేందుకు కాగ్నిజెంట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ పెట్టుబడి ద్వారా ప్రత్యక్షంగా దాదాపు ఎనిమిది వేల్ మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. కాగ్నిజెంట్ సంస్థ, తమ క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖపట్నంలోని కాపులుప్పాడ ప్రాంతంలో 21.31 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా, ఈ భూమిని ఎకరా కేవలం 99 పైసల నామమాత్రపు ధరకే కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ఐటీ క్యాంపస్‌ను నిర్మించి, కార్యకలాపాలు సాగించడానికి సిద్ధంగా ఉన్నామని కాగ్నిజెంట్ ప్రతినిధులు మంత్రి లోకేశ్ కు తెలియజేశారు. ఈ పెట్టుబడి ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, విశాఖపట్నం ఐటీ రంగంలో మరింత అభివృద్ధి సాధించడమే కాకుండా, స్థానికంగా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేసి, ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

# తుళ్లూరు పోలీస్ కస్టడికి జర్నలిస్టు కృష్ణంరాజు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై దారుణ వ్యాఖ్యలు చేసిన సీనియర్ పాత్రికేయుడు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజును తుళ్లూరు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. జూన్ 11న అరెస్టైన ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆ తర్వాత జీజీహెచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మూడు రోజుల విచారణ కోసం తుళ్లూరు పీఎస్‌కు తరలించారు. మంగళగిరి న్యాయస్థానం గురువారం ఇచ్చిన ప్రకారం, కృష్ణంరాజును 3 రోజుల పాటు తుళ్లూరు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ మొత్తం మూడు రోజుల పాటు పోలీసులు జర్నలిస్ట్ కృష్ణంరాజును విచారించనున్నారు. ఇలాంటి అమానుష వ్యాఖ్యలు చేసేలా ప్రేరేపించిందెవరు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎన్టీఆర్ ఘాట్‌కు కొత్త శోభ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ వర్ధంతి రోజు చాలామంది ప్రముఖులు అభిమానులు హైదరాబాద్ సచివాలయం పక్కనే వున్న ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించారు! ఎప్పటిలాగే జిహెచ్ఎంసి పుష్పాలంకరణ చేయించింది! అందరూ ఫోటోలకు పొజిచ్చి మీడియాతో మాట్లాడి వెళ్లారు! కానీ ఒక్కడు మాత్రం పరిసరాలు చూసి అసహనం వ్యక్తం చేశాడు! అతడే ఎన్టీఆర్ మనవడు, ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్! గ్రిల్స్ విరిగి ఉండటం, గేటు నుంచి ఘాట్ వరకు రోడ్డు దారుణంగా ఉండటం, సమాధి కూడా పెచ్చులు ఊడిపోయి ఉండటాన్ని ఆయన గమనించారు. ఎన్టీఆర్ ఘాట్ నవీకరణకు ప్రత్యేక అనుమతి ఇస్తే, తన సొంత ఖర్చుతో బాగు చేసుకుంటామని సంబంధిత అధికారితో మాట్లాడారు. అవసరమైతే ప్రత్యేకంగా లెటర్ రాస్తానని చెప్పారు. కానీ, హెచ్ఎండిఏ అధికారులు సుతారంగా తిరస్కరించినట్లు సమాచారం. ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. గత రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించారు. నిజానికి ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతుల కోసం 1.3 కోట్ల రూపాయలు వర్ధంతికి ముందే మంజూరు అయ్యాయి! పనులు నత్త నడక నడుస్తున్నాయి! ఇప్పుడు నవీకరణ పనులు వేగవంతం చేశారు. ఒక వారం రోజుల పాటు సందర్శకులకు ప్రవేశం లేదని నిర్వాహకులు చెప్పారు. పది రోజుల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి రంగులు వేయనున్నట్లు తెలిపారు.

# ఖబడ్దార్ జగన్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాన్ని జగన్ రెడ్డి భ్రష్టు పట్టించాడని రాజమండ్ర రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జగన్ కు మతి భ్రమించిందని, ఎర్రగడ్డలోనే, విశాఖ మానసిక ఆస్పత్రిలోనే చికిత్స చేయించాల్సి ఉందన్నారు. అసెంబ్లీకి రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా.. కేవలం కుట్ర రాజకీయాలకు తెరలేపి తన పర్యటనలు చేస్తున్నాడన్నారు. రౌడీమూకలు, గంజాయి మూకలను వెనకేసుకేసుకొస్తున్నాడని, వారి పరామర్శలకు వెళ్తున్నాడని చెప్పారు. సత్తెనపల్లి పర్యటనకు 100 మందికి పర్మిషన్ ఉంటే వేలమందిని పోగేసి ఏవిధంగా స్లోగన్స్ ఇప్పించాడో మనం చూశాం. తక్షణమే అధికారం కావాలి, ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవాలి, అరాచకం సృష్టించాలి, అవినీతితో దోచుకోవాలనే లక్ష్యంతోనే జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని వివరించారు. అభివృద్ధి సంక్షేమంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే.. ప్రజా స్వామ్య హక్కులకు ఎక్కడా భంగం కలించకుండా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుంటే.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆభాసు పాలుచేయాలని జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు. ఎక్కడికి వెళ్లినా అరాచకం, ఆటవికం, పోలీసుల మీద దాష్టికం, ప్రజల మీద దాష్టికాలకు పాల్పడుతున్నాడు. నిన్న జరిగిన పర్యటనలో ఇద్దరు మరణిస్తే కనీసం వారిని పరామర్శించడానికి కూడా వెళ్లలేదు. కూటమి ప్రభుత్వం రాక ముందు జరిగిన సంఘటనను తీసుకు వచ్చి ప్రభుత్వానికి అంటగడుతున్నారు.



# బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఎమ్మెల్సీ కోదండరాం కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రయోజనాలను బచావత్ ట్రిబ్యునల్ విస్మరించిందని టీజేఎస్ చీఫ్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. బనకచర్ల ద్వారా రెండు వందల టీఎంసీలు మాత్రమే అని చెప్పినా.. 300 టీఎంసీలు తరలించుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఇవాళ(శుక్రవారం) టీజేఎస్ కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు మౌనం వహిస్తున్నారని మండపడ్డారు ఎమ్మెల్సీ కోదండరాం. తెలంగాణ బీజేపీ నేతలు మాట్లాడకపోతే ఈ అన్యాయంలో వారికి వాటా ఉన్నట్లే అవుతుందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగితే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయింపులు చేయాలని అన్నారు. గోదావరిలో తెలంగాణ వాటాను కేంద్ర ప్రభుత్వం తేల్చాలని కోరారు ఎమ్మెల్సీ కోదండరాం. తెలంగాణ నీటి వాటా తేల్చాలి కానీ.. వెయ్యి టీఎంసీలు చాలనేది అ సందర్భపు మాటలని ఎమ్మెల్సీ కోదండరాం చెప్పారు.

బనకచర్ల ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ముందు తెలంగాణకు ఉన్న నీటి హక్కులు కాపాడుకోవాలని సూచించారు. తర్వాత నీళ్లు ఎక్కడి నుంచి ఎక్కడకు తరలించాలనే టెక్నికల్ అంశాలు వస్తాయని చెప్పారు. ఐదేళ్లలో కాళేశ్వరం ద్వారా వంద టీఎంసీలు కూడా వినియోగించుకోలేదని అన్నారు. తుమ్మిడిహెట్టి కూడా కడతామని తనకు కేసీఆర్ గతంలో హామీ ఇచ్చారని కోదండరాం పేర్కొన్నారు.

# అర్చకుల జీవితాల్లో ఆశలు నింపిన మంత్రి కొండా

- 18 మంది ఉద్యోగులకు అర్చక సంక్షేమ నిధి ట్రస్టు ద్వారా గ్యాట్యూటీ, మెడికల్ సాయం చెల్లింపు
- రూ. 32 లక్షల చెక్కును అర్చక, ఉద్యోగులకు అందజేసిన మంత్రి
- రిటైర్ ఉద్యోగులను సన్మానించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- తమకు కొండంత సాయం చేశారని మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేవాదాయ శాఖలో కొన్ని సంవత్సరాల తరబడి పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగుల జీవితాల్లో రాష్ట దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆశలు నింపారు. రాష్ట్వ్యాప్తంగా ఉన్న దేవాయాల్యాల్లో ప్ని చేస్తున్న అర్చ్కుల దీర్ఘకాలిక కోరిక్ను నెరవేర్చారు. అన్ని ఆల్యాల్లో సుదీర్ఘ కాలంగా సేవ్లు అందిస్తున్న అర్చ్క, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రేకంగా నిధిని ఏర్పాటు చేశారు. అయితే, గురువారం రాష్ట దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ్, ఎండోమెంటు డైరెక్ట్ వెంక్రావు తదిత్ర అధికారుల్తో అర్చ్క, ఉద్యోగ సంక్షేమ నిధి చెక్ ను అందజేశారు. 18 మంది ఉద్యోగులకు అర్చక సంక్షేమ నిధి ట్రస్టు ద్వారా గ్యాట్యూటీ, మెడికల్ సాయం అందజేశారు. రూ. 32 లక్షల చెక్కును ఉద్యోగులకు మినిస్టర్ కొండా సురేఖ ఇచ్చారు. వీడివీడిగా వారికి ఆర్డర్ కాపీలు అందజేశారు. అనంతరం రిటైర్ అయిన ఉద్యోగులను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చ్క, ఉద్యోగుల సంక్షేమం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివ్రించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు ల్బి చేకూరుతుంద్ని ఆమె చెప్పారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి ఇవ్వం జ్రుగుతుంద్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించిన్ట్లు చెప్పారు. మరణానంతరము చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింవు ఈ నిధి ఉప్యోగ్పుతుంద్నారు. ఈ నిధి కింద ఉద్యోగుల్కు.... మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అంద్జేయ్డం జ్రుగుతుంద్నారు.

మంత్రి సురేఖమ్మకు రుణపడి ఉంటాం: అర్చక, ఉద్యోగులు

ఏండ్ల తరబడి పెండింగ్ ఉన్న సమస్యను తీర్చినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు. మంత్రి తమకు కొండంత సాయం చేశారు. వివిధ పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి .28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు ద్వారా గ్రాట్యుటీ రూ 4.00 లక్షల నుండి రూ8.00 లక్షలకు పెంచడం హర్షణీయం. ఈ గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లించడం చాలా సంతోషకరమన్నారు. ఎవ్రైనా అకాలం చ్నిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/- ల నుండి రూ 30,000/- లకు పెంచడం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## యోగ డే ఏర్పాట్లు పూర్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గచ్చిబౌలి లోని క్రీడా స్టేడియంలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ కార్యక్రమం నిర్వహణపై తెలంగాణ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ నిర్వహణ ఏర్పాట్లపై ఆయుష్ శాఖ అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. యోగ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశం.

ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయుష్ శాఖ కు చెందిన యోగ శిక్షకులు, మెడికోలు, వివిధ పాఠశాల లకు చెందిన 5500 విద్యార్థులు పాల్గొంటారు. యోగ డే కార్యక్రమంలో భాగంగా ఉదయం 6.20 నుండి 6.30 వరకు స్టేడియంలో యోగ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు. 6.30 నుండి 7.00 ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి వర్చువల్ ప్రసంగం ను విక్షేందుకు స్టేడియం లో ఎల్ఈడి ల ఏర్పాటు. 7.00 నుండి 7.45 వరకు యోగ కార్యక్రమం.

7.45 నుండి 7.50 వరకు యోగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులను వేదిక పైకి ఆహ్వానం పలుకుతారు. 7.50 నుండి 8.00 వరకు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ ప్రసంగం ప్రారంభమవుతాయి. 8.00 నుండి 8.05 వరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగం.



యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేష్ గారితో కలసి స్వాగతం పలికిన విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు

## తెలంగాణ అభివృద్ధి నమూనా

# సామాజిక న్యాయానికి ఆర్థిక శక్తి పునాది

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్థికాభివృఎద్ధికి మానవీయత జోడిస్తూ ప్రజా ప్రభుత్వం అభివృఎద్ధికి కొత్త నిర్వచనాన్ని రచిస్తోంది, సామాజిక న్యాయాన్ని వునాదిగా చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించేందుకు కట్టుబడినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సు, అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాటు సామాజిక, పర్యావరణ బాధ్యతలను పాటిస్తూ అభివృఎద్ధిలో నూతన మోడల్‌ను అందిస్తోంది అన్నారు. ట్రికిల్‌డౌన్ మాదిరిగా కేవలం పై నుంచి అభివృఎద్ధి కిందకి జారుతుందని నమ్మే యుగం ముగిసిందని, అందరినీ అభివృఎద్ధిలో భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ప్రకారం ఆర్థికాభివృఎద్ధి సామాజిక న్యాయంపై ఆధారపడాలని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు సి ఎస్ ఆర్ నిధులను దానం కోసం కాకుండా బాధ్యతతో వినియోగించాలని, ప్రశంసల కోసం కాకుండా సామాజిక మార్పు కోసం కృఎషి చేయాలని పిలువునిచ్చారు. సంస్థల నిర్మాణంతో పాటు సమాజాల శ్రేయస్సు దిశగా పని చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం పారదర్శకంగా నిధులను వినియోగించే విశ్వాసాన్ని కలిగిస్తోందని, పెట్టుబడులకు అనువైన వాతావరణం కలిగిన ప్రదేశంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. భాషా సమస్యలేమి లేకుండా, శాంతిభద్రతలు మెరుగ్గా ఉండే రాష్ట్రంగా తెలంగాణను అభివర్ణించారు. అభివృఎద్ధిలో దేశీయ రాష్ట్రాలతో కాకుండా అభివృఎద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోందని, హెల్త్, ఫార్మా, ఐటీ, ఫుడ్ గ్రైన్స్ రంగాల్లో తెలంగాణ తిరుగులేని స్థానాన్ని సంపాదించిందన్నారు. పేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యువ భారత్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నామని, మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 100 పాఠశాలలు మంజూరు చేశామని తెలిపారు. వాటి నిర్వహణ బాధ్యతకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం గమనార్హమని చెప్పారు. గతంలో నిర్మించిన 100 ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అభివృఎద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులు కేవలం చట్టపరమైన బాధ్యత కాకుండా సామాజిక బంధం అనే దృఎష్టితో వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అభివృఎద్ధి ఫలితాలు కేవలం ఆఫీసులకే పరిమితం కాకుండా ప్రభుత్వ పాఠశాలల బాలికలకు, రైతులకు, గ్రామీణ కళాకారులకు చేరాలన్నారు. పరిశ్రమలను విరాళాలిచ్చే సంస్థలుగా కాకుండా ప్రభుత్వ భాగస్వాములుగా చూస్తున్నామని, మహిళా సంఘాలకు నిధులకే పరిమితం కాకుండా శిక్షణ, మార్కెటింగ్ అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణాలు కాలక్రమేణా పాతవవుతాయని, ప్రజల నైపుణ్యం, ఆత్మవిశ్వాసం మాత్రం స్థిరంగా ఉండి ప్రభావాన్ని చూపుతాయని అన్నారు. ప్రతి సి ఎస్ ఆర్ పథకం ప్రజలు స్వయం సమర్థులుగా మారేలా ఉండాలని, చేతులు చాచే విధంగా కాకుండా చేతులు చాపించే స్థాయికి తీసుకురావాలని అన్నారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన్, సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక్ రంజన్, కృఎష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నీటి విషయంలో బీఆర్ఎస్ అన్యాయం

### అద్దంకి దయాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గోదావరి – బనకచర్లపై తమ ప్రభుత్వం తప్పు చేస్తున్నట్లుగా మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బేసిన్ల గురించి తెల్వదని హరీష్‌రావు విమర్శించడం తగదని అన్నారు. శుక్రవారం మీడియాతో అద్దంకి దయాకర్ మాట్లాడారు. రాయలసీమని రతనాల సీమగా చేస్తామని మాజీ మంత్రి రోజా ఇంట్లో రొయ్యల వులుసు తిని కేసీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో ఎల్బీనిడియంలో సమావేశం పెట్టి ఉద్యమ కారులపై వైసీపీ అధినేత జగన్ రెడ్డి దాడి చేశారని... అలాంటి జగన్‌తో నీళ్ల కోసం కేసీఆర్ భేటీ కాలేదా అని నిలదీశారు అద్దంకి దయాకర్. బనకచర్లకు అనుమతి ఇప్పించే అవకాశాన్ని కల్పించింది హరీష్‌రావు కాదా అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులు పక్కకు పెట్టడానికి కారణం హరీష్‌రావునే అని ఆరోపించారు. తెలంగాణకు నీటి విషయంలో అన్నిరకాలుగా అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనే అని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు నీటి విషయంలో బీఆర్ఎస్ చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామని అన్నారు. గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్‌కి హరీష్‌రావు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. కృఎష్ణా జలాల్లో 299 టీఎంసీలకు పరిమితం అవ్వమని చెప్పింది కేసీఆర్ కాదా అని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టుల కంటే ముందు బనకచర్ల పర్మిషన్ వస్తే నికర జలాల్లో ఏపీకి లాభం జరుగుతోందని అన్నారు అద్దంకి దయాకర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు మాట్లాడుతున్నారు.. కానీ తెలంగాణకి జరిగే అన్యాయం గురించి ఎందుకు మాట్లాడటం లేదు. రాయలసీమ నష్టపోవాలని తెలంగాణ కోరుకోదు... కానీ తెలంగాణకు అన్యాయం జరగకూడదని మేము అనుకున్నాం. బీఆర్ఎస్ నేతలకే కనీసం బేసిక్స్ తెల్వదు. నీటి సమస్యలు వచ్చిన ప్రతిసారి నేనే చాంపియన్ అని హరీష్‌రావు అనుకుంటున్నారు. ప్రభుత్వ అంచనాలు తప్పుగా చూపిస్తున్నారు. ఇంత చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు....ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు అవసరమా. అరకొర జ్ఞానంతో ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయలు నీళ్లపాల్జేశారు. అపెక్స్ కౌన్సిల్‌కి బీఆర్ఎస్ నేతలు ఎందుకు హాజరు కాలేదు.

# తెలంగాణలో బీజేపీ వైపు ప్రజల మెరుగైన స్పందన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ చేపట్టిన గ్రామ స్థాయి కార్యక్రమాలకు తెలంగాణలో మంచి స్పందన లభించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా సాగాయని ఆయన వివరించారు. భజనలతో ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో కార్యకర్తలు చిన్న చిన్న సభలు, వర్క్‌షాపులు నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కలిగించారని కిషన్ రెడ్డి ప్రశంసించారు. మన ఊహించిందే కాకుండా మరింత స్పందన మనకు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చింది. ఇది తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్న సంకేతం, అని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఒక కీలక మలువులో ఉన్నారని, అధికార కాంగ్రెస్ పార్టీ పరిపాలన పూర్తిగా వైఫల్యమైందని, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం లేదని కిషన్ రెడ్డి విమర్శించారు.

ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు బీజేపీ వైపు ఆశతో చూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పూర్తి స్థాయిలో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ వ్యూహాత్మకంగా పని చేస్తుందని తెలిపారు.

ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఆలస్యం కావడం వల్ల గ్రామాలు నష్టపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలపై పోరాటం చేయాలి. దాని కోసం బీజేపీ కొత్త కార్యక్రమాల రూపకల్పన చేస్తోంది, అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సుశిక్షితులైన సైనికులుగా తయారు చేస్తాం

- తెలంగాణ పోలీస్ అకాడెమీలో 53 మంది బ్రాస్ బ్యాండ్ బిగులర్ (వెలిడిక్షన్) పోలీస్ శిక్షణ
- ముగింపు కార్యక్రమంలో డిజిపి డాక్టర్ జితేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ పోలీస్ అకాడమీలో సాయంత్రం జరిగిన 53 మంది బ్రాస్ బ్యాండ్ బిగులర్ పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ ఈ బ్రాస్ బ్యాండ్ అధికారులు ఇచ్చిన ప్రదర్శన చాలా అత్యున్నతంగా ఉన్నదని భవిష్యత్తులో రాష్ట్రంలో టెస్ట్ బ్యాండ్ గా గుర్తింపు పొందుతారని ప్రశంసించారు. రాబోయే ఆగస్టు 15 లేదా రిపబ్లిక్ డే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భాలలో ఈ శిక్షణ పొందిన టీమ్ ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. గతంలో 10 పోలీస్ యూనిట్స్ ఉండేవని రాష్ట్ర విభజన తర్వాత 29 యూనిట్లు ఉండటంవల్ల బ్రాస్ బ్యాండ్ టీమ్స్ తక్కువగా ఉన్నాయని అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముందుచూవుతో ఇటువంటి నాలుగు నెలల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం చాలా గొప్ప విషయమని కొనియాడారు. రిపబ్లిక్ డే, ఆగస్టు 15 లాంటి దినోత్సవాలలో కవాతును నడిపించేది బ్రాస్ బ్యాండ్ టీమ్స్ అని వారి ప్రాముఖ్యతను తెలియజేశారు. గత నాలుగు నెలలుగా తెలంగాణ పోలీస్ అకాడమీలో రాష్ట్రంలోని వివిధ యూనిట్ల నుండి దాదావు 53 మంది హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మరియు హోమ్ గార్డ్స అధికారులు కఠినమైన శిక్షణ పొందినారు. ఈ శిక్షణలో అధికారులు రకరకాల మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్ క్లారినెట్, డ్రమ్స్, ట్రంపెట్, ఫ్రెంచ్ పోర్న్ మరియు ట్రాంబోన్ లలో వీరికి హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, సురేష్ అసిస్టెంట్ డ్రిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఆర్మీ నుండి అధికారులు గత నాలుగు నెలలుగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరు మందికి డిజిపి పురస్కారాలు అందజేశారు. వారి ప్రదర్శన తిలకించిన తర్వాత సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ డిజిపి జితేందర్ వారి ప్రదర్శనకి మెచ్చి క్యాష్ రివార్డ్స ప్రకటించి అందజేశారు. ఒక్కో ట్రైనీకి రెండు వేల రూపాయలు ఇన్స్ట్రక్టర్ లకు ఆరు మందికి ఐదు వేల రూపాయల చొప్పున క్యాష్ రివార్డ్స అకాడమీ డైరెక్టర్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ డీజీపీ మరియు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ ని అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ అకాడమీ తరవున మోమెంటోస్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్, అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్ ఐపీఎస్ మరియు డిప్యూటీ డైరెక్టర్లు ఎస్. వెంకటేశ్వర్లు శ్రీదేవి అసిస్టెంట్ డైరెక్టర్లు ఇతర అకాడమీ సిబ్బంది, ట్రైనీస్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజా ఆరోగ్యానికి ఔషధం యోగా

- ప్రతి రోజు యోగా చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం
- మానసిక శారీరక ప్రశాంతత ఒక్క యోగా వలనే సాధ్యం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యం యోగా వలనే సాధ్యం అని రాష్ట్ర గృఎహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.. నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మంత్రి పార్థసారథి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ యోగా మన వురాతన సంప్రదాయం యోగాను అందరూ ఆచరించడం వల్ల వ్యక్తిగత, ప్రజాఆరోగ్యం తో పాటు జీవితం ఆనందమయం అవుతుందన్నారు. పాశ్చాత్య దేశాలు యోగాను చక్కటి ఆరోగ్యం అందించే ప్రక్రియగా నిత్యం ఆచరించే చర్యగా స్వీకరించాయని గుర్తుచేశారు. శరీరం, శ్వాస, మనసు మూడింటినీ అనుసంధానించే శక్తి యోగాలో ఉందన్నారు. మానసిక, శారీరక ప్రశాంతత యోగ వల్ల లభిస్తుందన్నారు. మీ ప్రథమ డాక్టరు యోగానే.. ప్రతీ రోజు యోగాచేస్తే మీరే ఒక డాక్టరు. ప్రతీ రోజు యోగా చేయడం ద్వారా సకల రోగాలు తొలిగిపోతాయి. సమాజాన్ని క్రమశిక్షణతో ముందుకు నడిపించవచ్చు.

యువత వ్యసనాల నివారణకు యోగ ఉత్తమ మార్గం : పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలంటే నివారించడానికి యోగా మంచి మార్గమని చెప్పారు. యోగాను ప్రజలకు పరిచయం చేయడం లక్ష్యంగా నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించాము. రేవు శనివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రయివేట్, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని యోగాసనాలు ఆచరించాలి..పలు చోట్ల ప్రతిరోజూ అనుభవజ్ఞులైన శిక్షకులతో యోగా శిక్షణ అందిస్తున్నారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న భారీ యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలతో పాటు అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సందర్భంలో కావున ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలి. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు అంతా సమన్వయంతో పని చేసి ఈ యోగా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

### సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకే వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మధ్యప్రదేశ్ కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సాహం అందిచ్చేందుకే తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారక వాలీబాల్ పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండో రోజు శుక్రవారం సాయంత్రం క్వార్టర్ ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సాహం అందిచ్చేందుకే తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారక వాలీబాల్ పోటీ నిర్వహిస్తున్నామని బసంత నగర్ కు చెందిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి పేర్కొన్నారు.

రెండో రోజు శుక్రవారం సాయంత్రం క్వార్టర్ ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. మూడు రోజులపాటు క్రీడాకా రులకు స్థానికంగా వసతి ఏర్పాటుచేసి, భోజన సౌకర్యా లు కల్పించి పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఏపీ సచివాల ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ రాజధాని ప్రాంతంలో రాష్ట్రస్థాయి కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు వారంలో 5 రోజుల పనిదినాలను ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది.

రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు సహా విభాగాధిపతులు, కార్పొరేషన్న, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ప్రస్తుతం వారంలో 5 రోజుల పనిదినాలు అమల్లో ఉన్నాయి. ఈ నెల 26తో గడువు ముగియనుండగా.. ఆ ఉత్తర్వులను పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఈ నెల 27 నుంచి ఏడాది పాటు ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాలకు సీఎస్ కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

సూర్య
విజయవాడ
శనివారం
21 జూన్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

## చమురు సంక్షోభంలో ప్రపంచం!

ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ప్రకటించిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకు కారణమైంది. ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషించే ఈ జలసంధి మూసివేస్తే, అంతర్జాతీయ ఇంధన వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. హోర్ముజ్ జలసంధి పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని ఇరాన్ మరియు ఒమాన్ మధ్య సముద్ర మార్గం. ఇది ప్రపంచ చమురు సరఫరాకు ప్రధానమైనదిగా మారింది. ప్రపంచమంతటా వినియోగించే ముడి చమురు మొత్తంలో సుమారు నాలుగవ వంతు ఈ మార్గం ద్వారా రవాణా అవుతోంది. సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు తమ చమురు ఉత్పత్తిని ఈ మార్గం ద్వారా ప్రపంచానికి ఎగుమతి చేస్తున్నాయి. అలాగే, ప్రపంచ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరాలో కూడా ఈ మార్గం ఎంతో కీలకంగా ఉంది. ఒకవేళ ఈ మార్గం మూసివేయబడితే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంది.

ఇరాన్ ఈ హెచ్చరిక చేయడానికి ప్రధాన కారణం గాజాలో జరుగుతున్న ఇజ్రాయేల్ దాడులు. హమాస్‌పై ఇజ్రాయేల్ జరుపుతున్న దాడులను వ్యతిరేకిస్తూ, ఇరాన్ ఆ గ్రూపుకు మద్దతుగా నిలుస్తోంది. హమాస్, హుథీలు, హిజ్బుల్లా వంటి గుంపులకు మద్దతిస్తూ, ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అమెరికా మిత్రదేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ వ్యూహాత్మక హెచ్చరిక జారీ చేసింది. ఈ చర్య ద్వారా అమెరికాను మరియు ఇతర పాశ్చాత్య దేశాలను అశాంతికి లోనుచేయాలన్న లక్ష్యం ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మిలిటరీ నిర్ణయం కాదు. ఇది ప్రపంచ చమురు సరఫరాకు కేంద్రబిందువైన మార్గాన్ని గులాబీ కుట్టినట్టు తాళించేందుకు ప్రయత్నం. ఇరాన్ చేసే ఒక్క ప్రకటనకే చమురు ధరలు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. బ్రెంట్ చమురు ధరలు 80 డాలర్లకు పైగా చేరాయి. దీనివల్ల దేశాల మధ్య ఆర్థిక అసమతుల్యతలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

భారతదేశం ఈ పరిణామాలకు తీవ్రంగా ప్రభావితమయ్యే దేశాల్లో మొదటిది. మన దేశం దాదాపు ఎనభై అయిదు శాతం ముడి చమురును విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటుంది. అందులో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తుంది. హోర్ముజ్ జలసంధి మూసివేయబడితే, భారతదేశానికి చమురు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. చమురు ధరలు ఒక్కసారిగా పెరిగితే, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు సామాన్య ప్రజలపై భారం మోపేలా ఉంటాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. పరిశ్రమల ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. చిన్న, మధ్యతరహా సంస్థలు నష్టపోతాయి. ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ఎక్కువ బడ్జెట్ కేటాయించాల్సి వస్తుంది. రూపాయి విలువ పడిపోతుంది. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతాయి. వృద్ధిరేటు మందగిస్తుంది.

ఇజ్రాయేల్‌కు ఇది ప్రత్యక్షంగా పెద్ద ముప్పు కాకపోయినా, పరోక్షంగా మాత్రం ప్రభావం ఉంటుంది. ఎందుకంటే ఇజ్రాయేల్ చమురును పర్షియన్ గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకోదు. కానీ ప్రపంచమంతా చమురు ధరల పెరుగుదలతో కుదేలైతే, ఆర్థికంగా ఇజ్రాయేల్‌కు మద్దతుగా నిలిచే దేశాలు కూడా వెనక్కి తగ్గే అవకాశముంది. ఇది ఇజ్రాయేల్‌కు మౌలిక మద్దతు తగ్గించే పరిస్థితికి దారి తీస్తుంది. ఈ విధంగా చూస్తే, ఇరాన్ చేస్తున్న చర్యలు గమనార్హమైన వ్యూహానికి భాగంగా ఉన్నాయి. ఒక వైపు తన మద్దతుదారులపట్ల నిబద్ధత చూపిస్తూ, మరోవైపు ప్రత్యక్షంగా తానేమీ చేయకుండా ప్రపంచ వ్యాప్తంగా అస్థిరత కలిగించేందుకు ప్రయత్నిస్తుంది. ఇటువంటి పరిణామాలను అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితి, అమెరికా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ లాంటి శక్తివంతమైన దేశాలు స్పందించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే అమెరికా యుద్ధ నౌకలు ఆ ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నాయి. తమ వాణిజ్య మార్గాలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవడానికి సన్నద్ధంగా ఉన్నాయి. ఒకవేళ ఈ జలసంధిని పూర్తిగా మూసివేస్తే, ప్రపంచమంతా చమురు సంక్షోభంలోకి జారిపోతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత క్షీణిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఇంధన సమస్యలతో, ద్రవ్యోల్బణ భయాలతో, ఉత్పత్తి తగ్గుదలతో బాధపడతాయి. అది ప్రపంచవ్యాప్తంగా మాంద్యం వచ్చే పరిస్థితిని తీసుకురావచ్చు.

ఈ పరిస్థితికి పరిష్కారంగా ప్రపంచ దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. భూమార్గ చమురు పైపులైన్లను అభివృద్ధి చేయాలి. ఆఫ్రికా మరియు మధ్య ఆసియా దేశాల నుంచి కూడా చమురు, గ్యాస్ సరఫరాకు మార్గాలు రూపొందించాలి. సముద్ర మార్గాల భద్రత కోసం ఉమ్మడి నౌకాదళాలు ఏర్పరచాలి. పెద్ద దేశాలైన భారత్, అమెరికా, చైనా, జపాన్ లాంటి దేశాలు సమన్వయంతో ముందడుగు వేయాలి. ఇరాన్ లాంటి దేశాలు చమురు వ్యాపారాన్ని మానవ జీవితాలపై ఆయుధంగా ఉపయోగించకుండా నిరోధించేందుకు రాజకీయ ఒత్తిడిని పెంచాలి. హోర్ముజ్ జలసంధి ప్రపంచ శరీరానికి గుండె తరహా మార్గం. ఇది మూసివేయడం అనేది ఊపిరితిత్తులను పని చేయకుండా ఆపడంతో సమానం. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్న నేపథ్యంలో ఈ జలసంధి మూసివేత ప్రపంచాన్ని ఆర్థిక కుదింపులోకి నెట్టే ప్రమాదం కలిగి ఉంది. ఇది కేవలం ఇరాన్ మరియు ఇజ్రాయేల్ మధ్య ఉన్న విభేదాలే కాదు, ఇది మానవాళి భద్రత, స్థిరతపై ప్రమాదం తెచ్చే అంశం. ఈ పరిణామాలను గంభీరంగా పరిగణించి, ప్రపంచ నాయకత్వం సమిష్టిగా స్పందించాల్సిన అవసరం తలెత్తింది. ఈ నిర్ణయం ద్వారా అమెరికా మీద ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం జరుగుతోంది. గత కొంతకాలంగా అమెరికా%-%ఇజ్రాయేల్ మధ్య బలమైన అనుబంధం ఉంది. అమెరికా ఇజ్రాయేల్‌కు అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తోంది. గాజా మీద జరుపుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఇరాన్ ఈ చర్యలు చేపడుతోంది. అయితే ఈ చర్య వల్ల పరోక్షంగా అమెరికా కూడా ఇంధన ధరల పెరుగుదలతో బాధపడే పరిస్థితి ఏర్పడుతుంది. అమెరికాలో ఇప్పటికే ద్రవ్యోల్బణం నియంత్రణ పెద్ద సమస్యగా మారింది. ఇంధన ధరల పెరుగుదల దానిపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఎన్నికల ముందు ఇలా ధరలు పెరగడం అధ్యక్షపదవిని ఆశించే నాయకులపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయగలదు. ఇది పాలకపక్షాలపై ప్రతికూల ప్రభావం చూపగలదు.

ఇంకోపక్క చైనా కూడా హోర్ముజ్ జలసంధిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. చైనా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారుల్లో ఒకటి. చైనాకు అవసరమైన చమురులో పెద్ద భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తుంది. హోర్ముజ్ జలసంధి మూసివేత ద్వారా చైనా ఎకానమీకి కూడా పెద్ద షాక్ వస్తుంది. చైనా ఇప్పటికే నెమ్మదిగా ఆర్థిక వృద్ధి వడిగా సాగుతోంది. ఇటువంటి సమయంలో ఇంధన ధరలు పెరగడం, సరఫరాలో అంతరాయం కలగడం వల్ల పరిశ్రమలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల చైనా అంతర్జాతీయంగా మిగతా దేశాలతో సహకారం పెంచాల్సిన అవసరం తలెత్తుతుంది. చైనా ఒకవేళ ఇరాన్ వైపు నిలబడితే, అది గల్ఫ్ దేశాలతో ఉన్న సంబంధాలను ప్రమాదంలోకి నెట్టే అవకాశముంది.

గల్ఫ్ దేశాలకు ఇది అత్యంత సంక్షోభకరమైన పరిస్థితి. వారు చమురు, గ్యాస్ ఎగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలు. హోర్ముజ్ జలసంధి మూసివేయబడితే, తమ చమురు బహిర్గత ప్రపంచానికి చేరవేయలేరు. ఇది వారి ఆర్థిక వ్యాప్తిని పూర్తిగా దెబ్బతీయగలదు. గల్ఫ్ దేశాలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడుతున్నాయి. పైపులైన్లు ద్వారా చమురును ఇతర పోర్టులకూ తరలించే మార్గాలను విస్తరించాల్సిన అవసరం తలెత్తింది. ఉమ్మడి రక్షణ ఒప్పందాల ద్వారా హోర్ముజ్ జలసంధి భద్రతను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యే అవకాశముంది.

ఇప్పుడు భారతదేశం విషయానికి వస్తే, దీన్ని వ్యూహాత్మకంగా చూసే సమయం వచ్చింది. భారత్ ఇప్పటికే మల్టీ సప్లయర్ మోడల్‌ను అనుసరిస్తోంది. అంటే ఒక్క ప్రాంతం మీద ఆధారపడకుండా చమురు దిగుమతులను విభజించేందుకు ప్రయత్నిస్తోంది. ఇటువంటి సమయంలో రష్యా, అమెరికా, బ్రెజిల్, మెక్సికో లాంటి దేశాల నుంచి కూడా చమురు దిగుమతులకు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అంతేగాక, దేశీయంగా పునరుత్పత్తిశీల ఇంధన వనరుల అభివృద్ధికి గణనీయ-ుమైన ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ మార్గాల్లో సోలార్, హైడ్రో, వాయు విద్యుత్ వనరులు ముఖ్యమైనవిగా నిలుస్తాయి. అంతేకాక, భారత నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా తూర్పు సముద్ర మార్గాల భద్రతను పెంచే అవసరం ఉంది.

భవిష్యత్తు దృష్ట్యా ప్రపంచ దేశాలు ఒక సార్వత్రిక వ్యూహాన్ని రూపొందించాల్సిన సమయం ఇది. అంతర్జాతీయ సముద్ర రవాణా భద్రత కోసం ఒక ప్రత్యేక సంస్థ ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. ఈ సంస్థ ద్వారా వ్యాపార మార్గాల భద్రతకు గట్టి పునాది వేసే అవకాశముంది. ఓవర్‌డిపెండెన్సీని తగ్గించేందుకు టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు అవసరం. జలసంధులు మూసివేయబడితే, చమురు నిల్వల వినియోగం, షార్ట్‌టర్మ్ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి ఆప్షన్లను ఉపయోగించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

ఇరాన్ చర్యలు ప్రపంచాన్ని తీవ్రమైన ఆర్థిక అస్థిరత దిశగా నెట్టే ప్రమాదం కలిగి ఉన్నాయి. దీన్ని కేవలం రాజకీయ విషయంగా కాకుండా, మానవతా కోణంలో కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇంధనాన్ని ఆయుధంగా మార్చే దేశాల కుదురును తగ్గించాల్సిన అవసరం తలెత్తుతోంది. హోర్ముజ్ జలసంధి మూసివేత అనేది కేవలం ఒక దేశం తీసుకునే నిర్ణయం కాదు అది ప్రపంచ చరిత్రలో ఒక కీలక మలుపు కావచ్చు. చమురు ఆధారిత ప్రపంచంలో ఈ మార్గం మూసుకుపోతే, ప్రతీ దేశానికి కొత్తగా ఆలోచించాల్సిన సమయం వచ్చినట్టే.

ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న హోర్ముజ్ జలసంధి సంక్షోభం కేవలం ఓ ప్రాంతీయ సమస్య కాదు , ఇది అంతర్జాతీయ స్థాయిలో ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వం, రాజకీయ సమతుల్యతలకు సంబంధించిన గంభీరమైన సమస్య. చమురు మరియు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ వంటి ప్రధాన వనరులు ఒక్క మార్గం మీద ఆధారపడే పరిస్థితి ఎన్నో దేశాల బతుకు బాగోగులకు సవాలు విసురుతుంది. ఇరాన్ చేసిన హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరిక ప్రపంచాన్ని ఒక అప్రమత్త దశలోకి తీసుకెళ్లింది. ఇది చమురు ధరల పెరుగుదలకు, ఆహార ధరల పెరుగుదలకు, ద్రవ్యోల్బణానికి, చివరికి సామాన్య జన జీవనానికి ముప్పుగా మారే అవకాశాన్ని కలిగిస్తోంది.

ఇలాంటి సమయంలో దేశాలు పరస్పర సహకారంతో, వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది ఒక గుణపాఠంగా మారాలి. ఇంధన పరంగా విదేశీ ఆధారాన్ని తగ్గిస్తూ, స్వదేశీయ వనరుల అభివృద్ధికి దృష్టి సారించాలి. అంతర్జాతీయ స్థాయిలో సముద్ర మార్గాల భద్రత కోసం కొత్త ఒప్పందాలు, మల్టీలేటరల్ ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. రాజకీయ విభేదాలను వ్యాపార మార్గాలపైన కురిపించడం తగదు. శాంతియుత ప్రపంచం కోసం అంతర్జాతీయ చట్టాలు, ప్రమాణాలు మరింత కఠినంగా ఉండాలి.



# ఎమర్జెన్సీ నేర్పిన పాఠాలు!

■ ప్రజాస్వామ్యంపై నలుగు మచ్చగా 1975 ఎమర్జెన్సీ! ■ ఎమర్జెన్సీకి 50 ఏళ్లు -మణిపూర్‌పై ప్రతిబింబం? ■ జైప్రకాశ్ విప్లవం నుండి విద్యార్థుల ఉద్యమాల దిశగా! ■ ఓటే ఆయుధం -1977 ఎన్నికల ఫలితాలు చరిత్ర మలిచాయి ■ ప్రజాస్వామ్యం అంటే మౌలిక హక్కుల రక్షణ -నేర్చుకోవాల్సిన పాఠాలు

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశంలో 1975 అత్యవసర పరిస్థితి ఒక చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. ఇందిరా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వంపై ఆరోపణలు, న్యాయవ్యవస్థపై ఒత్తిడి, ప్రజల మౌలిక హక్కులపై ఆంక్షలు దేశ ప్రజాస్వామ్యాన్ని తర్కించేటటువంటి స్థితికి తీసుకెళ్లాయి. ఈ పరిణామాలన్నీ కలిపి ప్రజల జీవితాల్లో గాఢమైన ప్రభావాన్ని చూపాయి. ఇప్పుడు 2025లో, ఈ సంఘటనకు 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆ సమయంలో జరిగిన పరిస్థితులను, దాని ప్రభావాలను, దేశం వాటి నుంచి నేర్చుకున్న పాఠాలను విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తీరు, నిర్ణయం తీసుకునే శైలిని గమనిస్తే ,అది పూర్తిగా ఒక నియంతృత్వ విధానం. 1975 జూన్ 25న అర్ధరాత్రి, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సంతకంతో ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈ నిర్ణయానికి కారణంగా తెలిపిన అంశాలు అంతర్గత స్థిరత్వం, శాంతి భద్రతలు బీఇవన్నీ ప్రజలకు అర్థంకాని నిపుణుల అంచనాకు మించి ఉండేవి. నిజానికి, ఇది రాజకీయ స్వార్థం కోసం తీసుకున్న నిర్ణయంగా భావించాలి.

ఆ సమయంలో అల్లాహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇందిరా గాంధీ ఎన్నికలు అక్రమమని పేర్కొనడం ఆమెకు రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ తీర్పు వలన ఆమె లోక్సభ సభ్యత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఆమెకి అప్పటిదాకా ఉన్న ప్రధానమంత్రి పదవిని కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, తన అధికారం నిలబెట్టుకునేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసే దిశగా ఆమె అడుగులు వేసింది. ఈ నేపథ్యంలోనే అత్యవసర పరిస్థితిని అర్థరాత్రి ప్రకటించడం జరిగింది.

ఈ ప్రకటన తరువాత దేశంలో పెద్ద ఎత్తున అరెస్టులు జరిగాయి. ప్రధానంగా ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా జైప్రకాశ్ నారాయణ, మొరార్ జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వాని, జార్జ్ ఫెర్నాండేజ్ వంటి నేతలు అరెస్టయ్యారు. అనేకరాష్ట్రాల్లో స్థానిక నాయకులను కూడా నిర్దిష్ట ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారు. మొత్తం మీద పౌరుల మౌలిక హక్కులు కాలరాయబడ్డాయి.

అత్యవసర పరిస్థితికి కారణమైన మూడవ అంశం ప్రజల భయం. పత్రికలు పని చేసే ఆస్కారమే లేదు. మీడియా స్వేచ్ఛ పూర్తిగా నియంత్రించబడింది. ప్రముఖ పత్రికలు ప్రభుత్వపు సమాచారంతోనే నడవాల్సిన పరిస్థితి వచ్చింది. కొన్ని మేధావులు, రచయితలు, పాత్రికేయులు ఈ సమయంలో విచారకర పరిస్థితులకు గురయ్యారు. “ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలు తమ ఖాళీ సంపాదకీయ స్థలాన్ని నిరసనగా ముద్రించాయి.

ఈ పరిస్థితిలో సంజయ్ గాంధీ పాత్ర కీలకం. ఆయన అధికారిక పదవిలో లేకపోయినా, ఆయన నేతృత్వంలో కొంత మంది అధికారుల బృందం నిర్బంధ కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు చేయడం ప్రారంభించారు. కొన్ని లక్షల మంది నిర్బంధ శస్త్రచికిత్సలకు గురయ్యారు. ఇది దేశవ్యాప్తంగా శక్తివంతమైన ప్రతిఘటనకు దారి తీసింది. ప్రజల మధ్య తీవ్ర అసహనం ఏర్పడింది.

న్యాయవ్యవస్థపై ప్రభావం కూడా ఆ కాలంలో గమనించదగ్గది. హాబియస్ కార్పస్ పిటిషన్లను తిరస్కరించడం, అరెస్టులపై విచారణ నిలిపివేయడం వంటి చర్యలతో న్యాయవ్యవస్థ స్వతంత్రత దెబ్బతిన్నది. అదే సమయంలో జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా ఒక చారిత్రక తీర్పులో, వ్యక్తిగత స్వేచ్ఛ రాజ్యాంగ బలం అనే విషయాన్ని ప్రస్తావించారు.

ఇది భారత న్యాయ చరిత్రలో ఒక మైలురాయి అయింది.ఆ కాలంలో విద్యార్థి ఉద్యమాలు అత్యంత శక్తివంతంగా సాగాయి. బీహార్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో విద్యార్థి సంఘాలు పోరాటాలు చేపట్టాయి. జైప్రకాశ్ నారాయణ నాయకత్వంలో జరిగిన సంపూర్ణ విప్లవం ఉద్యమం దేశవ్యాప్తంగా యువతలో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని పెంచింది. అప్పటి విద్యార్థి నాయకుల్లో ఎంతో %శ్రీఫ్వతీ% ప్రముఖ రాజకీయ నాయకులుగా ఎదిగారు.

ఇంతగా అణచివేతల మధ్య ప్రజలు 1977 లో ఓటు హక్కును ఓ ఆయుధంలా ఉపయోగించారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రక ఓటమిని చవిచూసింది. 1977 ఎన్నికల్లో జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద విజయంగా నిలిచింది. జైప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం నైతికంగా విజయవంతమైంది. ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ తమ తమ నియోజకవర్గాల్లో ఓడిపోయారు. ఇది భారత ప్రజల నైతిక విజయం.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అత్యవసర పరిస్థితి సమయంలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించింది. షా కమిషన్ ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ నివేదికలు అధికార బలవంతపు దుర్వినియోగాన్ని బహిర్గతం చేశాయి. ఈ నివేదికలు భారతదేశ చరిత్రలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను గుర్తు చేసే పాఠాలుగా నిలిచిపోయాయి.

భారతదేశంలో 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ ఒక చరిత్రలో చీకటి ముహూర్తంగా నిలిచింది. అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య వ్యవస్థపై మాయని మచ్చగా మారింది.

ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛలు, అభిప్రాయ వ్యక్తీకరణ హక్కులు మూసివేయబడ్డాయి. న్యాయవ్యవస్థ, మీడియా వంటి ప్రజాస్వామ్య వ్యవస్థల మూలసూత్రాలు బాగా దెబ్బతిన్నాయి. రాజకీయ వ్యతిరేకులను నిర్బంధాలు చేయడం, భయాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలు ప్రజల ఆజ్ఞత్యాన్ని పెంచాయి. ఇలాంటి పరిస్థితులు దేశ ప్రజాస్వామ్యానికి ఒక పెద్ద అవమానం.

ఇప్పుడు ఈ పరిస్థితిని మణిపూర్ రాష్ట్ర పరిస్థితులతో పోల్చవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా మణిపూర్ లో మైతేయి, కుకి సముదాయాల మధ్య ఘర్షణలు, వివాదాలు ప్రజాస్వామ్యానికి ముప్పు సృష్టిస్తున్నాయి. ఆ ప్రాంతంలో ప్రజల హక్కులు, భద్రతా పరిస్థితులు దారుణంగా పాడు కావడం, వేదన పుట్టించడం మన దృష్టికి వస్తున్నవి. ప్రభుత్వ చర్యలు ఆలస్యంగా, అస్పష్టంగా ఉండటం ప్రజల్లో అసంతృప్తి, నమ్మకానికి లోటును కలిగిస్తోంది. ఇది ఒక రకాలుగా ప్రాంతీయ ఎమర్జెన్సీ పరిస్థితిగా భావించవచ్చు.

1975 ఎమర్జెన్సీ సమయంలో జరిగిన విధంగా, మణిపూర్ లో కూడా ప్రజల హక్కులు కాలరాయబడ్డాయి. అభిప్రాయ వ్యక్తీకరణకు దారులు మూసివేయబడ్డాయి. సమాజంలో భయ వాతావరణం నెలకొంది. 1975లో దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జైప్రకాశ్ నారాయణ లాంటి నేతలు ఉద్యమించి, ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు. మణిపూర్ లో ప్రస్తుతం సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు, మానవ హక్కుల సమితులు ఈ బాధితుల పక్షంలో నిలబడుతున్నాయి.

మీడియా కూడా 1975 ఎమర్జెన్సీ సమయంలో అధిక నియంత్రణకు గురైంది. ఆ సమయంలో పత్రికలు నిరసనగా ఖాళీ స్థలాలతో మౌనంగా నిలిచాయి. మణిపూర్ లో జాతీయ మీడియా సమగ్రంగా కవర్ చేయకపోవడం ప్రజల బాధను మరింత పెంచింది. సామాజిక మాధ్యమాలే విస్తృత చైతన్యాన్ని కలిగించాయి, కానీ అవి సమస్య పరిష్కారానికి మన్నికైన మార్గాలను సృష్టించలేకపోయాయి.

1975 ఎమర్జెన్సీ తర్వాత దేశ ప్రజలు 1977 ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు భారీగా ఓటు వేశారు. మణిపూర్ పరిస్థితికి ఇలాంటి సరైన పరిష్కారాలు ఇప్పటివరకు రాలేదు. ఇది ప్రజల ఆత్మ గౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుంది.

ఈ రెండు పరిస్థితుల ముఖ్య పాఠం ఏమిటంటే బీ ప్రజాస్వామ్యం మన దేశ బలమైన సంపద. అది అణచివేయబడినప్పుడు ప్రజలు ఎప్పటికైనా తమ హక్కుల కోసం నిలబడతారు. కానీ అది మళ్లీ పునరుద్ధరించబడడానికి సమాజం మొత్తం, ప్రభుత్వ విధానాలు సమన్వయంతో ముందుకు రావాలి. ప్రజల సంక్షోభాలను ప్రభుత్వాలు అర్థం చేసుకొని సరైన మార్గదర్శకత్వం అందించకపోతే, భవిష్యత్తులో మరిన్ని సంక్షోభాలు నెలకొంటాయి.

1975 అత్యవసర పరిస్థితి నుంచి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ప్రజల చైతన్యం అవసరం. మీడియా స్వేచ్ఛ మన ప్రజాస్వామ్యానికి అద్దం. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వానిదే. మౌలిక హక్కులు తక్కువజేయబడినప్పుడు ప్రజల జీవితం అంధకారంలోకి వెళ్లిపోతుంది. ప్రజల నిశ్చలమైన ఓటు హక్కు చరిత్రను మలచగల శక్తి కలిగినది. అధికార దుర్వినియోగం ఎప్పటికైనా ప్రజల తిరస్కరణకు గురవుతుంది.

ఇప్పటి పరిస్థితిని పరిశీలిస్తే బీ కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ నియంత్రణ, ప్రజల హక్కులపై ముప్పు, ఆర్థిక, రాజకీయ పరిమితుల పేరిట తీసుకునే నిర్ణయాలపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. మీడియా స్వేచ్ఛను పరిరక్షించడం, న్యాయవ్యవస్థపై గౌరవం చూపించడం, విద్యార్థి ఉద్యమాలకు నైతిక మద్దతు ఇవ్వడం, చరిత్రను మరచిపోకపోవడం అనే అంశాలు నేటి తరం గుర్తుంచుకోవాలి.

మొత్తం మీద నేటికి 1975 అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యం గెలిచిన పోరాటంగా, చరిత్రను మలిచిన ఉదంతంగా, నేటికీ ప్రేరణనిచ్చే ఘట్టంగా నిలిచిపోయింది.

# జీ హుజూర్ బాంచన్ దొర సంస్కృతి

**టీ.చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్,**
**9849058266**

■ ఆత్మ గౌరవ ఉద్యమం సామాజిక సమానత్వం ■ ఆత్మగౌరవ నినాదం సామాజిక చైతన్యానికి ప్రతీక ■ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలపై వివక్ష కొనసాగడం దురదృష్టకరం ■ హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యచరణమే ఆత్మ గౌరవ నినాదం ■ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది ■ హక్కుల సాధన కోసం సంఘటితమై పోరాడాలి

**నిన్నటి తరువాయి భాగం....**

“జీ హుజూర్, బాంచను దొర సంస్కృతి“

నిజాం రాజ్యము లో పై సామాజిక వ్యవస్థకు అతి క్రూరమైన ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ తోడై ‘జి హుజూర్ ““భాంచను కాలమొక్కుతా “అనే సంస్కృతి ప్రబలి శూద్రులు ,అతి శూద్రాలకు ఆస్తుల పై హక్కు లేక బానిసలు గ దుర్భరమైన బతుకులు బతకడం జరిగింది .ఇలాంటి సామాజిక ,సాంస్కృతిక,ఆర్థిక నేపథ్యంలో పుట్టుకొచ్చిన తిరుగు బాటే సాయుధ రైతాంగ పోరాటం .(1944 నుంచి1950) భూమి, భుక్తి, విముక్తి కొరకు పోరాటం జరిపింది.దున్నే వానిదే భూమి ,వెట్టి చాకిరి నిర్మూలన నినాదాలతో పోరాటం కొనసాగింది .4000 మంది అమ-రులయినారు.చివరకు 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ లో హైదరాబాద్ సంస్థానం విలీనం కావడం జరిగింది. ఇక్కడ విముక్తి అంటే ఫ్యూడల్ భూస్వాము ల నుంచి విముక్తి పొందడం ,వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందడం స్వేచ్ఛగా ఆత్మగౌరవంతో బ్రతకడం. అయిన నేటికి గ్రామీణ ప్రాంతాలలో ఈ సంస్కృతీ సజీవం గానే ఉంది. ఆత్మవిశ్వాసాన్ని నింపి ఈ సంస్కృతిని రూపుమాపతే గాని బీసీ ఉద్యమాలు ముందుకు సాగవు. ఆత్మగౌరవ ఉద్యమం సామాజిక సమానత్వానికి శంఖారావం.

ఆత్మగౌరవం అనే ఉద్యమం దక్షిణ భారతదేశంలోని తమిళనాడులో 1925లో ప్రారంభమైంది. కుల వ్యవస్థ కారణంగా నలిగిపోతున్న నిమ్న వర్గాలకు సామాజిక సమానత్వాన్ని సాధించేందుకు రామనాథన్ ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం, ఈ ఉద్యమానికి ఈ.వి. రామస్వామి నాయకర్ గారిని (పెరియారు) నాయకత్వం వహించమని కోరారు. పెరియారు నేతృత్వంలో ఆత్మగౌరవ ఉద్యమం వేగంగా విస్తరించింది. ఈ ఉద్యమ ప్రభావం తమిళులు నివసించే శ్రీలంక, మయన్మార్, సింగపూర్, మలేషియా దేశాల వరకూ వ్యాపించింది. ఈ ఉద్యమ సూత్రాల ప్రకారం ు “మనిషి తన ఆత్మగౌరవాన్ని అభివృద్ధి చేసుకుంటేనే అతని వ్యక్తిత్వం వికసిస్తుంది. ఆత్మగౌరవం ఉన్నవాడు ఎప్పటికీ ఇతరులకు గులామగిరి చేయడు. పెరియారు స్పష్టంగా పేర్కొన్న విషయం ఏమిటంటే: మన దేశం నుండి ఉన్నత%-%నిమ్న కుల భావనలు పూర్తిగా తొలగినప్పుడే, నిజమైన ఆత్మగౌరవం గురించి మనం ఆలోచించగలుగుతాం.” ఆయన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం అహర్నిశలు పోరాడారు. తమిళ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించిన డీఎంకే, ఏఐడీఎంకే పార్టీలు తాము ఈ ఆత్మగౌరవ ఉద్యమము నుంచే పుట్టామని,అదే స్ఫూర్తిని కొనసాగిస్తున్నామని ప్రకటించుకున్నాయి. ఆ స్ఫూర్తితోనే ఈ పార్టీలు సామాజిక న్యాయాన్ని ప్రధాన ఎజెండాగా మార్చుకుని, రాష్ట్ర రాజకీయల పై ప్రభావం చూపాయి. చూపిస్తూనే ఉన్నాయి.అగ్రవర్ణ బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలలో సమానత్వం అనే భావనను బలంగా పంచాయి. ఈ విధంగా, ఆత్మగౌరవ ఉద్యమం తమిళ




సమాజాన్ని మాత్రమే కాదు, భారతదేశంలో సామాజిక చైతన్యాన్ని మేల్కొలిపే శక్తిగా నిలిచింది.

భారత స్వాతంత్ర్య పోరాటం–

నిజానికి, భారత స్వాతంత్ర్య సంగ్రామం కూడా ఒక గొప్ప ఆత్మగౌరవ పోరాటమే. బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడం, స్వతంత్రంగా పాలించుకోవడమే ఆ ఉద్యమ లక్ష్యం. బ్రిటిష్ వారు దేశ ఆర్థిక వ్యవస్థను దోపిడీ చేశారు, చేతివృత్తులను నాశనం చేశారు, అనేక కరువు కాటకాలకు కారణమయ్యారు. అయినప్పటికీ, వారు కొన్నివిషయాల్లో భారతదేశానికి చేసిన మేలు మరవ లేము అనేక రాజ్యాల తో,సంస్థానాలతో ముక్కలు చెక్కలు గా ఉన్న ఈ దేశాన్ని ఏకీకృతం చేశారు. ఒకే రకమైన పాలన వ్యవస్థను అమలు చేశారు. ఆంగ్ల మాధ్యమ విద్య ద్వారా ప్రపంచ విజ్ఞానానికి తలుపులు తెరిచారు. పాశ్చాత్య భావజాలం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు, మహిళా సాధికారత వంటి భావనలను పరిచయం చేశారు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయ సమాజంలో సామాజిక చైతన్యం చిగురించింది. రాజారామ్మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు పూలే దంపతులు, పెరియార్, శ్రీనారాయణ గురు, బాబా సాహెబ్ అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం వంటి మహానుభావులు సమాజంలోని అనేక దురాచారాలను రూపుమాపేందుకు అహర్నిశలు కృషి చేశారు. బ్రిటిష్ పాలనలో రైల్వేలు, జాతీయ రహదారులు, నౌకాశ్రయాలు నిర్మితమయ్యాయి. ముంబయి, కలకత్తా, చెన్నై వంటి నగరాలు అభివృద్ధి చెందాయి. అయినప్పటికీ, భారతీయులు స్వయంపాలనకోసం ఉద్యమించారు. “పరాయిపాలన వద్దు”, “స్వాతంత్ర్యం మాకు ముద్దు”, “మా దేశాన్ని మేమే పాలించుకుంటాం” అనే నినాదాలతో బ్రిటిష్ వారి పాలనకు ముగింపు పలికారు.ఇక్కడ అభివృద్ధి కంటే ఆత్మగౌరమే ఎక్కువ ప్రాధాన్యత వహించింది. అయితే ు ఈరోజు మనం నిజంగా ఆత్మగౌరవంతో మన దేశాన్ని పాలించుకుంటున్నామా? ఇది మిలియన్ డాలర్ ప్రశ్న. ఇప్పటికీ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వివక్ష కొనసాగుతోంది. రాజ్యాధికారం ఇంకా అగ్రకులాల చేతిలోనే ఉంది. మెజారిటీ ప్రజలకు పాలనా వ్యవస్థలో పాత్ర లేదు. తెల్లదొరలు “దోపిడీ పేరుతో అభివృద్ధి” చేశారని,కానీ నేడు “నల్ల దొరలు అభివృద్ధి పేరుతో దోపిడీ”కొన సాగిస్తున్నారనే తీవ్ర విమర్శలు కూడా గలవు. స్వాతంత్ర్య పోరాట లక్ష్యం ఆత్మగౌరవంతో కూడిన సమానత్వభరిత సమాజ నిర్మాణమే. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే నేడు మనకు మరొక స్వాతంత్ర్య ఉద్యమం అవసరం ు అది రాజకీయ,ఆర్థిక ,సామాజిక అంశాల పై.ఇది సమాన అవకాశాలపై, నిజమైన ప్రజాపాలనపై ఆధారపడిన ఉద్యమం కావాలి. 1983లో ఎన్టీ రామారావు తెలుగు ప్రజల భాషకు, సంస్కృతికి సాహిత్యానికి గుర్తింపు లేదని ఇంకా దేశము లో “మదరాసీలు“గానే పిలువబడుతున్నామని “తెలుగువారి ఆత్మగౌరవం’ అనే మహత్తర నినాదంతో టిడిపి పార్టీని స్థాపించి, కాంగ్రెస్ ను ఓడించి అధికారాన్ని చేపట్టారు. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవాన్ని రగిలించారు. కానీ ఆ ఉద్యమ ఫలితాలు బీసీలకు చేరింది నామ మాత్రమే. బిసి ల పార్టీ అని చెప్పుకునే అగ్ర కుల పార్టీ గా మారి పోయింది.వారు ,వారి వారసులు మాత్రం అధికారాన్ని ,ఐశ్వర్యాలను అనుభవిస్తున్నారు. బీసీ లు మాత్రం వారి పల్లకిని మోసే కూలీలుగా మిగిలిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, అప్పటి ఆంధ్ర పెత్తందారుల పాలనలో తెలంగాణ కొంత మేరకు అభివృద్ధి సాధించినా, నీళ్లు, నిధులు, నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ %-% ఆత్మగౌరవ నినాదంతో స్వరాష్ట్రాన్ని కోరుకున్నాం. ఆంధ్రా పెత్తందారుల దాస్య శృంఖలాల నుంచి విముక్తి కోసం గళమెత్తాం. ఈ ఉద్యమంలో అభివృద్ధి కన్నా ఆత్మగౌరవమే ప్రధాన బలంగా నిలిచింది. కానీ, ఆత్మగౌరవం కోసం జరిగిన ఉద్యమంలో బీసీలకు మాత్రం రాజ్యం రాలేదు. సామాజిక తెలంగాణా కల నెరవేరలేదు. అందరి త్యాగాలు చివరికి వృథా అయ్యాయనే తార్కిక విచారం మిగిలింది. భారత రాజ్యాంగం– ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవాన్ని కల్పించిన మహత్తర గ్రంధం .ఇందులోని ప్రాముఖ్యమైన అంశాలు ు ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 15 (వివక్షకు వ్యతిరేకంగా) ఆర్టికల్ 17 (అంటరానితనం నిర్మూలన), ఆర్టికల్ 21 (జీవించు హక్కు), ఇవన్నీ వ్యక్తిగత ఆత్మగౌరవానికి పునాదు లు .ఈ రాజ్యాంగం దళితులు, బీసీలు, మైనారిటీలకు సామాజిక న్యాయం కోసం మార్గం చూపింది. ఆత్మగౌరవం తో జీవించేందుకు రాజ్యాంగమే అస్త్రం.

**తరువాయి భాగం రేపటి సంచికలో**

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రతకు పెద్ద పీట వేయాలి!

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను,మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రభుత్వ అసువత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు,దోమలకు,పాములకు, విష సర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్న రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం.

’ వైద్యో నారాయణో హరి ‘ అంటారు కదా,ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద,బిక్కి,నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు.

మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు,వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది.

ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు,నిరుపేదలకు ఒక దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు,అక్కడి డాక్టర్లు,మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో,అప్యాయతతో నడుచుకొని,వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఏమైనా ‘ ఆరోగ్యమే మహాభాగ్యం ‘ అంటారే అలా ఆనారోగ్యంపాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము,దూళి పేరుకుపోకుండా,విష పురుగులు,తేళు వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తత తో వ్యవహారించాల్సిన తక్షణ కర్తవ్యం,బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పై ఎంతైనా వుంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి కాని, భయభ్రాంతులు కలిగించేలా చెత్త,చెదారం తో, అపరిశుభ్రతకు కేర్ ఆఫ్ అడ్రస్ గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.ఇలా అపరిశుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు మన ప్రభుత్వ ఆసుపత్రులు మారితే పేద,నిరుపేద రోగులకు వచ్చిన జబ్బు మాట దేవుడెరుగు లేని కొత్త జబ్బులు కొని తెచ్చుకున్న వారవుతారు.కాబట్టి ప్రభుత్వ దవఖాన రోగులకు వచ్చిన చికిత్సకు మెరుగైన వైద్యం చేసి వారి జబ్బు నయం అయ్యేలా చూడాలి కానీ వారికి సకాలంలో వైద్యం అందించకుండా వారికి వచ్చిన జబ్బు మరింత ముదిరిపోయేలా,వారిని మరింతగా శిక్షించేలా బాధపెట్టేలా వైద్యం ఉండకూడదు.అంటే ‘ కొండ నాలుక కు మందు వేస్తే వున్న నాలుక ఊడి పోయిందంట ‘ అలాంటి దారుణ పరిస్థితులు పేద,నిరుపేద రోగులకు తలెత్తకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వారు తగు జాగ్రత్తలు తీసుకోని లక్షలాది రూపాయల జీతం తీసుకుంటున్న తమ పవిత్ర వైద్య వృత్తికి తగు న్యాయం చేకూర్చాల్సిన కనీస బాధ్యత వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది.

**– బుగ్గన మధుసూదనరెడ్డి,**

# బిజినెస్

## అమెజాన్ సంగీత దినోత్సవం భారీ డీల్స్

ఈ ప్రపంచ సంగీత దినోత్సవం (21 జూన్ 2025) సందర్భంగా, అమెజాన్. డీల్స్ అందిస్తోంది. ప్రసిద్ధ బ్రాండ్లు బోట్, జెబిఎల్, నాయిస్, సోనీ, బోస్ లాంటి వాటి హెడ్‌ఫోన్‌లు, డిస్కౌంట్, సౌండ్ బార్లు మరియు మ్యూజికల్ వాయిద్యాలపై 75% డిస్కౌంట్ లభిస్తుంది. అదనంగా, ఎస్బిఐ క్రెడిట్ కార్డు ఈఎంఐ లావాదేవీలపై రూ.1,250 వరకు ఆదా చేసే అవకాశం ఉంది.
ముఖ్యంగా, బోట్ ఎయిర్‌డోప్స్, సోనీ డబ్ల్యూహెచ్ -1000 ఎక్స్‌ఎం 4, జెబిఎల్ ట్యూన్ బీమ్ 2 టిడబ్ల్యూఎస్ వంటి ప్రముఖ హెడ్‌ఫోన్‌లతో పాటు సోనీ హెచ్‌టీ - ఎస్20ఆర్, బూమర్ క్రెక్ ప్రో వంటి సౌండ్ బార్‌లపై ఆకర్షణీయమైన తగ్గింపులు ఉన్నాయి. మార్షల్, జెబిఎల్ వంటి పోర్టబుల్ బోర్డులు మరియు కాసియో కీబోర్డ్, యమహా గిటార్, బోయా మైక్ వంటి సంగీత వాయిద్యాలు కూడా ఆఫర్‌లలో ఉన్నాయి.
ఈ సందర్భంగా, వినియోగదారులు అమెజాన్.ఇన్ సందర్శించి తమకు నచ్చిన ఆడియో గాడ్జెట్లు మరియు మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్‌లను ప్రత్యేక తగ్గింపుతో కొనుగోలు చేశారు. చేయవచ్చు.




శ్రవణానుభవాన్ని అందించే అవకాశం కల్పించే ఈ డీల్స్‌తో, ప్రపంచ సంగీత దినోత్సవాన్ని జ్ఞాపకంగా మార్చుకోండి. ఈ వేడుకకు భాగంగా, అమెజాన్ కస్టమర్ల కోసం ప్రీమియం మ్యూజిక్ గాడ్జెట్లపై ఎంపికలు విస్తరించింది. డీజే కంట్రోలర్లు, ఎలక్ట్రానిక్ కీబోర్డ్, వైరలెస్ మైక్రోఫోన్లు వంటి ప్రొఫెషనల్ మ్యూజిక్ గేర్ కూడా అందుబాటులో ఉన్నాయి. పయనీర్ డి డిజె-ఎఫ్ఎల్ఎక్స్4 డీజే కంట్రోలర్, జువారెజ్ జెఆర్ కె 661కీబోర్డ్, బోయా బాయాలింక్ మైక్ వంటి సాధనాలు సంగీతప్రియులు, క్రియేటర్ల కోసం ఉత్తమ ఎంపికలుగా నిలుస్తున్నాయి. ఇప్పుడు అమెజాన్.ఇన్ ను సందర్శించి సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టండి.

## ఎఫ్ & ఓ ట్రేడర్లకు పేటీఎం మనీ కొత్త సాధనాలు




వన్97 కమ్యూనికేషన్స్ యొక్క సంపద-టెక్ విభాగం అయిన పేటీఎం మనీ, భారతదేశంలోని రిటైల్ ఫ్యూచర్స్ ఆప్షన్స్ (ఎఎ-ఓ) ట్రేడర్ల అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా అధునాతన ట్రేడింగ్ సాధనాల సూట్‌ను ప్రారంభించింది. వీటిలో రియల్-టైమ్, మల్టీ-లెగ్ ఆప్షన్ ట్రేడ్‌ల కోసం లిఆప్షన్స్ స్కాల్పర్‌లి, టెక్నికల్ చార్ట్‌ల నుండి ప్రత్యక్ష అమలు కోసం లిట్రేడ్ ఫ్రమ్ చార్ట్స్‌లి (చార్ట్‌ఐక్యూ ద్వారా ఆధారితం), సమర్థవంతమైన వ్యూహ సెటప్ కోసం ఆప్షన్ చైన్ నుండి లిబాస్కెట్ ఆర్డర్స్‌లి మరియు ఎస్ఈబీఐ -రిజిస్టర్డ్ విశ్లేషకులచే నిర్వహించబడిన లిట్రేడింగ్ ఐడియాస్‌లి వంటి వినూత్న లక్షణాలు ఉన్నాయి. ఈ సాధనాలు సంక్లిష్టమైన ట్రేడ్‌లను సరళీకృతం చేయడానికి, నిర్ణయం తీసుకోవడాన్ని మెరుగుపరచడానికి మరియు నిపుణుల అంతర్దృష్టులకు ప్రాప్యతను అందించడానికి రూపొందించబడ్డాయి - అన్నీ ఒకే, సహజమైన ప్లాట్‌ఫారమ్‌లో.
క్రియాశీల వ్యాపారులకు మరింత మద్దతు ఇవ్వడానికి, పేటీఎం మనీ పోటీతత్వ 9.75% వడ్డీ రేటుతో పే లేటర్ మార్జిన్ ట్రేడింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది, మూలధన సామర్థ్యాన్ని పెంచుతుంది. భారతదేశ ఉత్పన్నాల మార్కెట్‌లో రిటైల్ భాగస్వామ్యం వేగంగా పెరుగుతుండడంతో, ఈ ఆఫర్‌లు అధునాతన ట్రేడింగ్ మౌలిక సదుపాయాలకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించడానికి పేటీఎం మనీ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. అవసరమైన యాక్టివేషన్ మరియు రిస్క్ బహిర్గతం చేసిన తర్వాత, అన్ని ఫీచర్లు ఇప్పుడు యాప్ యొక్క తాజా ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ వెర్షన్‌లలో ఎఫ్-ఓ విభాగం కింద అందుబాటులో ఉన్నాయి.

## హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, దిగంబర్ క్యాపిటల్ మైక్రో లోన్లను భీమా




ముంబై, జూన్ 17, 2025: ప్రముఖ జీవిత బీమా ప్రదాత అయిన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతదేశంలోని వెనుకబడిన ప్రాంతాలలోని సూక్ష్మ రుణగ్రహీతలకు జీవిత బీమా కవరేజీని విస్తరించడానికి దిగంబర్ క్యాపిటల్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్ మరియు మరిన్ని రాష్ట్రాలలోని 120 జిల్లాల్లో దిగంబర్ క్యాపిటల్ యొక్క బలమైన నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడం ద్వారా, సెమీ-అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించడం ద్వారా ఆర్థిక చేరికను మరింతగా పెంచడం ఈ సహకారం లక్ష్యం.
ఈ చొరవ ద్వారా, రెండు సంస్థలు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక రక్షణ అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తాయి. సూక్ష్మ రుణాలతో బీమాను అనుసంధానించడం ద్వారా, ఊహించని సంఘటనలు జరిగినప్పుడు రుణగ్రహీతలు మరియు వారి కుటుంబాలు రక్షించబడతాయని భాగస్వామ్యం నిర్ధారిస్తుంది. ఈ చర్య "2047 నాటికి అందరికీ భీమా" అనే దార్శనికతకు అనుగుణంగా ఉందని మరియు పేద వర్గాలకు సామాజిక భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని రెండు కంపెనీల నాయకులు నొక్కి చెప్పారు.

## ఐఎంటీ హైదరాబాద్ ఓరియంటేషన్‌తో బ్యాచ్ ప్రారంభం




హైదరాబాద్, జూన్ 18, 2025 - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ (ఐఎంటీ) హైదరాబాద్ 2025-27 బ్యాచ్ విద్యా సంవత్సరాన్ని "అభ్యుదయం 2025" మేనేజ్‌మెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌తో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిసిఎస్ హైదరాబాద్ హెడ్ శ్రీ చల్లా నాగ్, ఎలికో లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ వనితా దట్ల, ఐఎంటీ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) బహరుల్ ఇస్లాం హాజరయ్యారు.
ప్రారంభ ఉపన్యాసంలో డైరెక్టర్ డా. ఇస్లాం విద్యార్థులలో క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తన, మరియు నేర్చుకునే తత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. నేర్చుకోవడం తరగతిలో మాత్రమే కాకుండా మనసుకు అలవాటు కావాలని చెప్పారు.
డా. వనితా దట్ల తన ప్రసంగంలో సమకాలీన మేనేజ్‌మెంట్ విద్యలో సరైన సమాచారాన్ని విశ్లేషించే సామర్థ్యం, అనుకూలత అవసరం, మరియు మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్న అంశాలపై దృష్టి పెట్టారు. విభిన్నతతో కూడిన వృద్ధి సంస్థల బలోపేతానికి మార్గదర్శకమవుతుందని ఆమె పేర్కొన్నారు.
చివరగా, టిసిఎస్ హెడ్ శ్రీ చల్లా నాగ్ సాంకేతికత అభివృద్ధిని వివరించారు. ఏఐ, క్లౌడ్, ఐఓటీ, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలలో సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, వాటిని బాధ్యతగా ఎలా ఉపయోగించాలో విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. "వాగ్దానం చేయగలిగినదాన్ని మాత్రమే చేయండి, చేసిన వాగ్దానాన్ని తప్పకుండా నెరవేర్చండి" అని చెప్పారు.

## బూమర్ కొత్త టీవీసీతో స్వాగ్‌కు కొత్త నిర్వచనం




జూన్ 2025, నేషనల్ - మార్స్ రిగ్లీ తన ప్రసిద్ధ గమ్ బ్రాండ్ 'బూమర్' కోసం క్రికెట్ స్టార్ జస్ప్రీత్ బుమ్రాతో కలిసి ఓ నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. "బూస్ నుంచి బూమ్ వరకు" అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ టీవీసీ, బబుల్ గమ్‌ను మామూలు సరదాకి మించి, ధైర్యం, ఆత్మవిశ్వాసం, స్టైల్‌ను వ్యక్తీకరించే చిహ్నంగా చూపిస్తుంది. బుమ్రా టీజ్‌లను ఎదుర్కొంటూ బూమర్ గమ్ నమిలి బుడగ ఊదే సీనుతో ఈ ప్రచారం ఆకట్టుకుంటోంది. ఇది ఒకే సారి బూమర్‌కు చెందిన అనుభవాన్ని సరదాగా మరియు ప్రేరణాత్మకంగా నూతన తరం వరకు తీసుకెళ్తోంది.
బూమర్ గమ్ తన స్టైల్, బబుల్ పవర్‌తో గమ్ మార్కెట్లో ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఈ కొత్త ప్రచారం ద్వారా బ్రాండ్ తన వారసత్వాన్ని కొనసాగిస్తూనే, కొత్త తరానికి స్టైలిష్ సిగ్నేచర్‌ను అందిస్తోంది. స్ట్రాబెర్రీ, ఆరెంజ్, వాటర్‌మెలన్ లాంటి ఫ్లేవర్‌లతో ఇప్పటికే విజయం సాధించిన బూమర్ లాలిపాప్‌ల తర్వాత, ఈ టీవీసీ గమ్ విభాగంలో మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా మారింది.
బూమర్ టీవీసీపై మార్స్ రిగ్లీ మార్కెటింగ్ చీఫ్ నిఖిల్ రావు మాట్లాడుతూ, "ఆత్మవిశ్వాసం కొన్నిసార్లు బుడగ ఊదినంత ఈజీగా ఉంటుంది" అన్న సందేశాన్ని యువతకు చేరవేయడమే లక్ష్యమని చెప్పారు. బ్రాండ్‌కి కొత్త ఎటిట్యూడ్‌ను తీసుకువచ్చే సమయమిదని, దానికి బుమ్రా కంటే సరైన చిహ్నం మరెవ్వీ లేదని డీడీబీ ముద్రా గ్రూప్ సీసీఓ రాహుల్ మాథ్యూ అభిప్రాయపడ్డారు.

# యుద్ధ భయాల మధ్య స్వల్ప లాభాల్లో మార్కెట్లు

### నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 24,800 మార్క్ దాటింది.



ముంబయి, జూన్ 21, 2025:ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, గ్లోబల్ మార్కెట్ల మిశ్రమ ధోరణి నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ భయాల మధ్య భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 187 పాయింట్లు పెరిగి 81,549 వద్ద, నిఫ్టీ 48 పాయింట్ల లాభంతో 24,841 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు బలపడి 86.58కి చేరింది.
నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ, డాక్టర్ రెడ్డీస్ లాభాల్లో ఉండగా, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్ ఒత్తిడిలో ఉన్నాయి.
ఇక ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ, ఆస్ట్రేలియా సూచీలు నష్టాల్లో ఉండగా, హాంకాంగ్, దక్షిణ కొరియా మార్కెట్లు లాభాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ చమురు ధర 2% తగ్గి 77.22 డాలర్లకు పడిపోయింది.
మదుపర్లు ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాలను తీవ్రంగా గమనిస్తున్న పరిస్థితి నెలకొంది. అమెరికాలో మాజీ అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధించిన రాజకీయ నిర్ణయాలు, ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపించేలా ఉండడంతో పెట్టుబడిదారులు రిస్క్ తీసుకోవడంలో వెనుకంజ వేశారు. ఇవే కాకుండా, యుద్ధ భయాలు, చమురు ధరల స్థిరతపై అనిశ్చితి కూడా మార్కెట్ల వేగాన్ని ప్రభావితం చేస్తోంది.
ఇక, భారత మార్కెట్ల పరంగా చూస్తే, ఎఫ్ఎంసీజీ, ఆటో, ఫార్మా రంగాలు లాభాల్లో కొనసాగుతుండగా, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు కొంత ఒత్తిడిలో ఉన్నాయి. నిఫ్టీలో 50 షేర్లలో సగం మేర లాభాల్లో ఉన్నాయి. ముడిచమురు ధరలు స్వల్పంగా తగ్గినా, మార్కెట్లపై దీని ప్రభావం తక్కువగా ఉంది. తద్వారా, శుక్రవారం ట్రేడింగ్‌లో ఇండెక్సులు స్థిరంగా ఉన్నా, మదుపర్ల అప్రమత్తతతో వాలటిలిటీ కొనసాగుతుం.

# మేలో ఈక్విటీ లాభాలతో మిడ్-స్మాల్ క్యాప్స్ మెరుగుపాటు

పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ తాజా వ్యూహ నివేదిక ప్రకారం, భారత ఈక్విటీ మార్కెట్లు మే 2025లో బలమైన పనితీరును నమోదు చేశాయి, దీనికి మెరుగైన స్థూల ఆర్థిక సూచికలు మరియు బలమైన పెట్టుబడిదారుల సెంటిమెంట్ కారణమని అసెట్ మేనేజ్‌మెంట్ తాజా వ్యూహ నివేదిక తెలిపింది. నిఫ్టీ 50 1.7% పెరిగి 24,800 దగ్గరకు చేరుకుంది, అయితే విస్తృత మార్కెట్ గణనీయంగా మెరుగ్గా పనిచేసింది, నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 6.5% లాభపడింది మరియు స్మాల్‌క్యాప్ 250 9.5% పెరిగింది. ఈ బలానికి స్థిరమైన పన్ను వసూళ్లు, పెరుగుతున్న విదేశీ మారక నిల్వలు, ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం మరియు %ూవీ×% డేటాలో నిరంతర బలం మద్దతు ఇచ్చాయి.
నిఫ్టీ పిఇ నిష్పత్తి 22.3% మరియు పిబి నిష్పత్తి 3.6% వద్ద ఉండటంతో, ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తూ వాల్యుయేషన్ గుణిజాలు పెరిగాయి. 50% కంటే ఎక్కువ మిడ్ మరియు స్మాల్ క్యాప్స్ ఇప్పుడు వారి ఐదేళ్ల సగటు పిఇ ల కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి, ఇది రిటైల్ మరియు సంస్థాగత పెట్టుబడిదారుల నుండి పునరుద్ధరించబడిన ఆసక్తిని సూచిస్తుంది. నిఫ్టీ 500 ఈక్వల్ వెయిట్ ఇండెక్స్ 8.5% పెరగడంతో మార్కెట్ వెడల్పు మెరుగుపడింది, ఇది సాధారణ నిఫ్టీ 500 యొక్క 3.5% లాభాన్ని అధిగమించింది, ఇది లార్జ్-క్యాప్ స్టాక్‌లకు మించి ఆరోగ్యకరమైన రికవరీని సూచిస్తుంది.
భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య పునరుద్ధరించబడిన ఉద్రిక్తతల కారణంగా రంగాలవారీగా, రక్షణ (22%) ర్యాలీకి నాయకత్వం వహించింది, ప్రకటన వ్యయం తిరిగి పుంజుకోవడంతో మీడియా (13%) ఆ తర్వాత ఉన్నాయి. లోహాలు (7.1%), రియాలిటీ (7.2%) మరియు పిఎస్‌యు బ్యాంకులు (6.6%) కూడా గణనీయమైన లాభాలను ఆర్జించాయి. దీనికి విరుద్ధంగా, ఎఫ్ఎంసిజి (-2.1%) అకాల వర్షాలు మరియు అధిక విలువలు కారణంగా నష్టపోయాయి, అయితే ఫార్మాస్యూటికల్స్ (-1.6%) మరియు హెల్త్‌కేర్ (-1.2%) నియంత్రణ ఒత్తిళ్లను ఎదుర్కొన్నాయి. భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య పర్యాటక స్టాక్‌లు కూడా స్వల్ప క్షీణతను చవిచూశాయి.
స్థూల రంగంలో, బలమైన ఎఫ్‌పిఐ ప్రవాహాలు మరియు పెరుగుతున్న ఫారెక్స్ నిల్వల మద్దతుతో రూపాయి ₹85.35/ డాలర్లు కి బలపడింది, ఇది 692.72 బిలియన్లకు పెరిగింది. ఏప్రిల్‌లో ఎస్ఐపీ ఇన్‌ఫ్లోలు రికార్డు స్థాయిలో ₹26,632 కోట్లకు చేరుకున్నాయి, మేలో డిఐఐ పెట్టుబడులు ₹67,642 కోట్లకు చేరుకున్నాయి. మే 20న తాత్కాలిక ఎఫ్‌పిఐ అమ్మకాలు జరిగినప్పటికీ, విదేశీ పెట్టుబడిదారులు ఈ నెలలో ₹11,773 కోట్ల వద్ద నికర కొనుగోలుదారులుగా ఉన్నారు. ఈ ట్రెండ్ ప్రపంచ అస్థిరతల మధ్య భారతదేశ ఈక్విటీ మార్కెట్ల పెరుగుతున్న లోతు మరియు స్థితిస్థాపకతను నొక్కి చెబుతుంది.

## శామ్సంగ్ బెస్పోక్ ఏఐ ఉపకరణాలు జూన్ 25న విడుదల




జూన్ 25న భారతదేశంలో శామ్సంగ్ బెస్పోక్ ఏఐ ఉపకరణాలను ప్రారంభించనుంది
భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్సంగ్, జూన్ 25న దాని బెస్పోక్ ఏఐ -ఆధారిత డిజిటల్ ఉపకరణాల 2025 శ్రేణిని ఆవిష్కరించనుంది. ఈ ప్రారంభంతో, భారతీయ వినియోగదారులకు అనుగుణంగా అధునాతన, సహజమైన మరియు కనెక్ట్ చేయబడిన గృహ పరిష్కారాలను పరిచయం చేయడం ద్వారా స్మార్ట్ లివింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని శామ్సంగ్ లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ఉత్పత్తి శ్రేణిలో ఏఐ -ఆధారిత స్మార్ట్ స్క్రీన్‌లు, సహజమైన రెండు-మార్గాల వాయిస్ ఇంటరాక్షన్, నాక్స్-గ్రేడ్ భద్రత మరియు స్మార్ట్‌థింగ్స్‌తో సజావుగా అనుసంధానం, రోజువారీ జీవితంలో సౌలభ్యం, వ్యక్తిగతీకరణ మరియు శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.
2025 బెస్పోక్ ఏఐ సిరీస్‌లో రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, వాషర్-డ్రైయర్ కాంబోలు మరియు ఎయిర్ కండిషనర్లు ఉన్నాయి, ఇవి ఇళ్లను మరింత ప్రతిస్పందించే మరియు తెలివైనవిగా చేయడానికి రూపొందించబడ్డాయి. ఈ ఉపకరణాలు వినియోగదారు ప్రాధాన్యతలను తెలుసుకోవడానికి, విధులను ఆటోమేట్ చేయడానికి మరియు నియంత్రణను మెరుగుపరచడానికి ఏఐ ని ఉపయోగిస్తాయి - వినియోగదారులు వారి ఇంటి వాతావరణంతో ఎలా సంకర్షణ చెందుతారో పునర్నిర్వచించడం. స్థిరత్వం మరియు వినియోగదారు-కేంద్రీకృత రూపకల్పనపై దృష్టి సారించి, కనెక్ట్ చేయబడిన జీవనాన్ని మరింత ప్రాప్యత మరియు సమర్థవంతంగా మార్చడం లైనప్ లక్ష్యం. ఈ ఆవిష్కరణతో పాటు, శామ్సంగ్ భారతదేశంలో మొట్టమొదటి బెస్పోక్ ఏఐ టెక్నికల్ సెమినార్‌ను నిర్వహిస్తుంది, ఇది దాని ఉపకరణాలకు శక్తినిచ్చే అత్యాధునిక సాంకేతికతను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం బహుళ-పరికర అనుభవాన్ని ఆచరణాత్మకంగా ప్రదర్శిస్తుంది, భారతీయ గృహాలకు సజావుగా కార్యాచరణ మరియు తెలివైన జీవితాన్ని అందించడానికి అన్ని పరికరాల్లో శామ్సంగ్ యొక్క ఏఐ పర్యావరణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో హైలైట్ చేస్తుంది.

# విడిగా విక్రయించే టీలో కల్తీ



టీ ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితం లో భాగమైపోయిన పానీయం. భారతదేశంలో ఇది అత్యంత ప్రజాదరణ పొందిన పానీయంగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా టీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, కల్తీ టీ సమస్య కూడా తీవ్రతరమవుతోంది. అధిక లాభాల కోసం కొన్ని అనధికారిక తయారీదారులు చీప్ కెమికల్స్, వాడిన ఆకులు, రంగులు, మరియు ఇతర కలుషితాలను ఉపయోగిస్తూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారు. ముఖ్యంగా బ్రాండెడ్ రకాలకు బదులుగా విడిగా విక్రయించే టీలో ఈ కల్తీల మోత అధికంగా ఉంది.
టీ కల్తీ అనేది టీ ఆకులను ఆకర్షణీయంగా చూపించేందుకు సింథటిక్ రంగులను కలపడం, వాడిన ఆకులను మళ్లీ ఎండబెట్టి కలపడం, బరువును పెంచేందుకు ఇసుక, కొమ్మలు, స్టార్చ్ వంటి పదార్థాలు కలపడం వంటి చర్యల ద్వారా జరుగుతుంది. వీటిలో కొన్ని చర్యలు ప్రమాదకరమైన రసాయనాల వాడకాన్ని కలిగి ఉండటంతో, వినియోగదారులకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశం ఉంటుంది. లాభాల కోసమే ఈ కల్తీలు జరుగుతున్నాయి కానీ దీని మూల్యం వినియోగదారుల ఆరోగ్యమే అవుతుంది.కల్తీ టీని గుర్తించడానికి కొన్ని ముఖ్య సూచికలు ఉన్నాయి. టీ ఆకుల రంగు ప్రకాశవంతంగా, అసహజంగా ఉంటే ఇది కల్తీకి సంకేతం. చల్లని నీటిలో ఉంచితే వెంటనే రంగు మారితే అది సింథటిక్ కలరింగ్ ఉండవచ్చని సూచిస్తుంది. అలాగే వాసన, రుచి, ఆకుల ఆకృతి, మరియు బ్రూవింగ్ తర్వాత మిగిలే అవశేషాల పరిశీలనతో కల్తీని గుర్తించవచ్చు. నాణ్యమైన టీ ప్రత్యేకమైన స్వచ్ఛత, సహజ వాసన, సమతుల్య రుచిని కలిగి ఉంటుంది.
చివరిగా, టీ స్వచ్ఛతను నిర్ధారించడం ప్రతి వినియోగదారుడి హక్కు. టీ బోర్డు కూడా రుచి, రంగు మెరుగుదల పేరుతో కల్తీని తీవ్రంగా ఖండిస్తోంది. వినియోగదారులు గుర్తింపు పొందిన వనరుల నుండి టీని కొనుగోలు చేయడం, దృశ్య తనిఖీలు, వాసన, ద్రావణీయత పరీక్షలు చేయడం ద్వారా కల్తీ టీను నివారించవచ్చు. కల్తీ రహిత, నాణ్యమైన టీను ఆస్వాదించేందుకు అవగాహనతో కూడిన ఎంపికలు ఇప్పుడు అత్యవసరం. అదనంగా, టీలో కల్తీని నిరోధించేందుకు ప్రభుత్వ విభాగాలు, టి బోర్డు, మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థలు కలిసి మరింత కఠిన నియంత్రణలు తీసుకురావాలి. లేబులింగ్, క్వాలిటీ సర్టిఫికేషన్, మరియు తరచూ నిర్వహించాల్సిన నిబంధిత నాణ్యత పరీక్షల ద్వారా మార్కెట్‌లో నకిలీ లేదా నాణ్యత లేని టీకి చోటు ఉండకూడదని పునరుద్ఘాటించాలి. చిన్న చాయ్ షాపుల దగ్గర నుండి పెద్ద టీకాంపెనీలు వరకు ప్రతి ఒక్కరిలోనూ నైతిక బాధ్యత కలగాలి. వినియోగదారులు మాత్రమే కాదు, ఉత్పత్తిదారులు, రిటైలర్లు కూడా కల్తీ నివారణలో భాగస్వాములు కావాలి.

## వోక్స్‌వ్యాగన్ చెన్నైలో తొలి పెర్ఫార్మెన్స్ సెంటర్ ప్రారంభం



చెన్నై, జూన్ 2025 - వోక్స్‌వ్యాగన్ ఇండియా చెన్నైలోని మౌంట్ రోడ్‌లో తన తొలి పెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది, ఇది ప్రీమియం మరియు పెర్ఫార్మెన్స్-ఆధారిత రిటైల్ అనుభవాల వైపు విస్తరణలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. చెన్నైలో ప్రారంభించబడిన రెండవ పెర్ఫార్మెన్స్ సెంటర్‌తో పాటు, ఈ చర్య తమిళనాడులో వోక్స్‌వ్యాగన్ నెట్‌వర్క్‌ను 27 అమ్మకాలు మరియు 19 సర్వీస్ టచ్‌పాయింట్‌లకు బలోపేతం చేస్తుంది. ఈ కేంద్రాలు గోల్ఫ్ జిటిఐ మరియు టిగువాన్ ఆర్ -లైన్‌తో సహా బ్రాండ్ యొక్క అధిక-పనితీరు మోడళ్లకు ప్రత్యేక కేంద్రాలుగా పనిచేస్తాయి, ప్రీమియం మరియు ప్రోగ్రెసివ్ మొబిలిటీ పరిష్కారాలను కోరుకునే కస్టమర్‌లకు మెరుగైన అనుభవాలను అందిస్తాయి.
విస్తృత విస్తరణలో భాగంగా, వోక్స్‌వ్యాగన్ భారతదేశం అంతటా 12 పెర్ఫార్మెన్స్ సెంటర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది, ఇది అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ఆకాంక్షలను తీర్చడానికి ఉద్దేశించిన దాని 'ప్రోగ్రెసివ్ పెర్ఫార్మెన్స్' వ్యూహానికి అనుగుణంగా ఉంటుంది. ఈ కేంద్రాలు ఐదు ఇంద్రియాలను ఉత్తేజపరిచేందుకు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి - దృష్టి, ధ్వని, వాసన, స్పర్శ మరియు రుచి - విలాసవంతమైన నేపథ్యంలో ఐకానిక్ వాహనాలను ప్రదర్శిస్తూనే. ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది మరియు ప్రీమియం షోరూమ్ వాతావరణాలతో, వోక్స్‌వ్యాగన్ దాని పనితీరు శ్రేణికి వినియోగదారులకు నిజంగా ప్రపంచ స్థాయి కొనుగోలు అనుభవాన్ని అందించాలని భావిస్తోంది.

## దక్షిణ భారతంలో నుటెల్లా నూతన అల్పాహార




ఫెరెరో అందిస్తున్న నుటెల్లా హాజెల్ నట్ కోకో స్ప్రెడ్ బ్రాండ్, 'ఉదయం రుచి నుటెల్లాతో మెరుగ్గా ఉంటుంది' అనే ప్రచారంతో దక్షిణ భారతదేశం అంతటా అల్పాహార టేబుళ్లకు మరిన్ని చిరు నవ్వులను తీసుకువస్తోంది. హాజెల్ నట్స్, ప్రీమియం కోకోతో తయారు చేసిన రుచికరమైన, క్రీమీ టెక్స్చర్ తో, నుటెల్లా దోసెలకు సరైన తోడుగా మారుతుంది - ఇది చాలా ఇళ్లలో ఉదయం పూట ఇష్టపడే వంటకంగా ఉంటోంది. ఉదయం పూట లను ప్రకాశవంతంగా, మెరుగ్గా, సంతోషంగా మార్చడంలో బ్రేక్ ఫాస్ట్ స్ప్రెడ్ పాత్రను ఈ టీవీసీ బలోపేతం చేస్తుంది. ఈ ప్రకటన ఉదయం తన పిల్లలను నిద్రలేపడానికి ప్రయత్నించే తల్లితో ప్రారంభమవుతుంది. కుటుంబం అంతా కలిసి టేబుల్ వద్ద అల్పాహారం ఆస్వాదిస్తూ టీవీసీ ముగుస్తుంది - ఇది నుటెల్లాతో 'ఉదయానికి సంతోషకరమైన ప్రారంభం'! ఈ క్యాంపెయిన్ గురించి ఫెర్రెరో ఇండియా నుటెల్లా మార్కెటింగ్ హెడ్ జోహెర్ కపుస్వాలా మాట్లాడుతూ, "నుటెల్లా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన బ్రేక్‌ఫాస్ట్ స్ప్రెడ్ బ్రాండ్‌లలో ఒకటి. అల్పాహార టేబుల్ చుట్టూ ఆనందకరమైన క్షణాలను సృష్టించడమే మా లక్ష్యం. దక్షిణ భారతదేశంలో, ఉదయం అనేది తరచుగా రుచికరమైన ఇంటి తరహా అల్పాహారంతో ప్రారంభమవుతుంది. అనేక ఇళ్లలో నుటెల్లా ఆ దినచర్యలో భాగ మైంది. దోస, నీర్ దోస, ఇడ్లీ ,అప్పం వంటి దక్షిణ భారతీయ ఇష్టమైన అల్పాహారాలతో నుటెల్లా ఎలా బాగా జతకడుతుందో చూపించడానికి మేం ఉత్సాహంగా ఉన్నాం. ఈ క్షణాలను మరింత ప్రత్యేకమైనవిగా చేస్తాం. ఈ ప్రచారం ద్వారా, అల్పాహారంతో వచ్చే చిన్న ఆనందాలను మేం వేడుక చేసుకుంటున్నాం మరియు దక్షిణ ప్రాంతం అంతటా అల్పాహార టేబుళ్లకు మరింత ఆనందాన్ని తీసుకురావాలని ఎదురుచూస్తున్నాం" అని అన్నారు.

## బజాజ్ అలియంజ్ ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తెలంగాణ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ను ప్రవేశపెట్టింది. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన కవరేజ్తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలియంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడానికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కోసం రూపొందించబడింది.
ప్రోడక్ట్ లాంచ్ కార్యక్రమంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సిఇఒ డాక్టర్ తపన్ సింఘేల్ మాట్లాడుతూ, "భారతదేశపు బలం దాని భిన్నత్వంలో ఉంది, అందుకు హెల్త్కేర్ కూడా మినహాయింపు కాదు. మీ కోసం రూపొందించబడిన ఇన్సూరెన్స్ - 'మీ కోసం' తో ప్రతి రాష్ట్రం యొక్క ప్రత్యేకమైన మెడికల్ ఎకోసిస్టమ్కు తగినట్లుగా మేము హెల్త్ ఇన్సూరెన్సు పునర్నిర్వచిస్తున్నాము. చికిత్స ఖర్చుల నుండి వ్యాధుల లక్షణాలు వరకు, ఆరోగ్య సంరక్షణ సవాళ్లు అన్ని ప్రాంతాల వారీగా మారుతూ ఉంటుంది, మరియు ఈ వాస్తవాన్ని తగినట్లుగా ఇన్సూరెన్స్లో మార్పులు రావాలి. ప్రతి భారతీయుని కోసం సరసమైన, అనేక ఫీచర్లు కలిగిన కవరేజ్ను అందించడం ద్వారా మేము ఆరోగ్య ఆర్థిక భద్రత అందరికీ అందుబాటులో ఉండే విధంగా, సముచితంగా ఉండే విధంగా మరియు వ్యక్తిగతంగా చేస్తున్నాము. ఆరోగ్య సంరక్షణ భద్రత అనేది ఒక విశేషాధికారంలాగా కాకుండా ప్రతి భారతీయునికి ఒక హక్కుగా ఉండాలి అని మేము నమ్ముతాము, దానిని సాకారం చేసే దిశలో 'మీ కోసం' అనేది ఒక అడుగు." అన్నారు.

## హైదరాబాద్‌కు ప్రిస్టిన్ కేర్ స్మార్ట్ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్‌లో ప్రిస్టిన్ కేర్ తన తొలి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించి నగరానికి 24ఐ7 క్యాష్‌లెస్, డిజిటల్ సేవాన్వితా ఆరోగ్యసేవలను అందిస్తోంది. గుర్గావ్, కొచ్చిల్లోనూ అదే రోజు కేంద్రాలు ప్రారంభించడంతో సంస్థ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8 ఆసుపత్రులతో విస్తరించింది. 400 పడకలు, 55 ఐసీయూ, 40 నీయోనేటల్ ఐసీయూ బెడ్స్, 20కు పైగా ఆపరేటింగ్ థియేటర్లతో నాలుగు నెలల వ్యవధిలోనే ప్రిస్టిన్ కేర్ భారీ స్థాయిలో విస్తరణ సాధించింది.




హైదరాబాద్ కేంద్రంలో 104 పడకలు, 4 మొడ్యూలర్ థియేటర్లు, 24ఐ7 అత్యవసర విభాగం, హై-డిపెండెన్సీ ఐసీయూ ఉన్నాయి. క్లౌడ్ ఆధారిత టెక్నాలజీతో మెడికల్ రికార్డులు, ఇన్సూరెన్స్ ప్రాసెసింగ్, ఆటోమేటెడ్ ల్యాబ్ డయాగ్నస్టిక్స్ అన్నీ సింగిల్ పేషెంట్ ప్లాట్‌ఫామ్‌లో అనుసంధానమవుతాయి. వన్-ట్యాప్ క్యాష్‌లెస్ అడ్మిషన్, ఖర్చుల లైవ్ ట్రాకింగ్, పర్సనల్ కేర్ కోఆర్డినేటర్ సహాయంతో పేషెంట్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.
డా. వైభవ్ కపూర్ ప్రకారం, ప్రిస్టిన్ కేర్ వైద్యసేవల్లో టెక్ ఆధారిత మార్పును తెస్తోంది. ప్రతి కేంద్రం మానవత్వం, క్లినికల్ క్వాలిటీ రెండింటినీ సమపాళ్లలో అందిస్తోంది. %ఖీ% 2028 నాటికి 50 ఆసుపత్రుల లక్ష్యంతో ముంబయి, బెంగళూరు, పుణేలో తదుపరి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సంస్థ సిద్ధమవుతోంది.



# జనసంద్రంగా విశాఖ తీరం

## నేడు అంతర్జాతీయ యోగా డే

## రికార్డులు నెలకొలిపేలా ఏర్పాట్లు

## ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ

**విశాఖ వేదికగా శనివారం(జూన్ 21) అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏపీ సర్కార్ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రధాని మోదీ పాల్గొననున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధనే లక్ష్యంగా యోగా డే కార్యక్రమాన్ని తలపెట్టారు. ఇందుకోసం ఏపీ సర్కార్ భారీ ఏర్పాట్లు చేసింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ సాగరతీరం ముస్తాబయింది. యోగాంధ్ర 2025 కోసం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిమీ మేర వేదికలు సిద్ధం చేశారు. అన్ని వేదికలలో మ్యాట్‌లు, విద్యుద్దీపాలు, ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రికార్డు స్థాయిలో ఒకేచోట 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఒకవేళ వర్షం పడితే.. కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఆంధ్ర వర్సిటీలో ప్రత్యామ్నాయ వేదిక కూడా సిద్ధంగా ఉంది.

జూన్ 21న ఉదయం 6.25 గంటలకు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగించనున్నారు. 6.30 నుంచి 6.45కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి, ఏపీ ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించనున్నారు. ఇక 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి.. 7.45 వరకు నిర్వహిస్తారు. దాంతో యోగాంధ్ర 2025 ముగుస్తుంది. యోగాంధ్ర 2025 నేపథ్యంలో నేడు విశాఖ నగరానికి వీవీఐపీల తాకిడి ఉంటుంది.

**విశాఖకు విఐపిల తాకిడి**

ఇంటర్నేషనల్ యోగా డే కోసం శుక్రవారం సాయంత్రం విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ చేరుకున్నారు. సాయంత్రం 6.40 గంటలకు ప్రత్యేక విమానంలో నగరానికి ప్రధాని వచ్చేసారు. ఇప్పటికే నగరంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో సాయంత్రం 5.30 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చారు.. అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి.. ప్రధానికి స్వాగతం పలుకుతారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుకున్నారు. ప్ర మంత్రి నారా లోకేశ్ ఉదయం 10 గంటలకు విశాఖ చేరుకున్నారు.

**ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్, టీషర్టు**

యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువు నిఘా పెట్టారు పోలీసులు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2వేలకు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్.. రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నారు.




**ఎస్‌పిజీ నిఘా నీడలో..**

ప్రధాని మోదీ యోగాసనాలు వేసే వేదికను %ఎూ+% తమ ఆధినంలోకి తీసుకుంది. వేదిక మొత్తం నిఘా నీడలో ఉండే ఏర్పాటుల చేశారు. ఎక్కడైనా చిన్న అనుమానం ఉన్న.. ట్రాఫిక్ జామ్ అయినా.. కమాన్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులకు క్షణాల్లో సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

**ప్రజల ఆగ్రహ**

వేడుకలకు మూడురోజుల ముందే రోడ్లు మూసివేయడంపై ప్రజలు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పుడే ఇలా అయితే 21న పరిస్థితి ఏంటో?" అంటూ ప్రశ్నిస్తున్నారు. అవసరమైన వ్యాపారాలు, స్కూళ్లు, హాస్పిటల్ రూట్లను కూడా బ్లాక్ చేయడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల పాటు ట్రాఫిక్ నిలిచిపోయిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



**పోలీసుల తీరుపై విమర్శలు**

పోలీసు శాఖ ముందస్తుగా రూట్ మ్యాపులు, ట్రాఫిక్ [illegible] ప్రకటించకపోవడంతో ప్రజల్లో అవగాహన లేక గందరగోళం నెలకొంది. వేడుకలు జరగడంలో ప్రజలకు అభ్యంతరం లేకపోయినా, సాధారణ ప్రజల నిత్యజీవితాన్ని ఇబ్బంది పెట్టే విధంగా చర్యలు తీసుకోవడం సరికాదని విశాఖ వాసులు అంటున్నారు. అధికారుల నుంచి క్లారిటీ లేకపోవడం, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ లో లోపాలున్నాయని అభిప్రాయపడుతున్నారు.


**ఎం.ఎస్. రావు**
**సూర్య ప్రత్యేక ప్రతినిధి, విశాఖపట్నం**


## యోగా డే కార్యక్రమం - ముఖ్య వివరాలు



మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది.

25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాల పాటు సూర్య నమస్కారాలు చేస్తారు ఎక్కువ మంది ఒకే చోట చేయడం తో పాటు ఎక్కువ మంది ఒకే సారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నిస్ రికార్డులను సాధించడమే లక్ష్యంగా కార్యక్రమం తలపెట్టారు.

విశాఖ లోని రామకృష్ణా బీచ్ నుంచి భోగాపురం వరకూ 26 కిలోమీటర్ల మేర విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

విశాఖలోని ఆర్కే బీచ్ వేదికగా మొత్తం 3.19 లక్షల మంది ఒకే చోటు నుంచి యోగా చేసేలా ఏర్పాట్లు పూరయ్యాయి.

ఏపీలో తలపెట్టిన యోగా డే లో పాల్గొనేందుకు 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.

మే 21 తేదీ నుంచి జూన్ 21 వరకూ నెల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతో పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 5451 మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు.

నెల రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్ తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశారు.

యోగా డే లో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టు లు , 5 లక్షల యోగా మ్యాట్ లు సిద్ధం చేశాం.

ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్ల కు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

జూన్ 21 తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు.



## చరిత్రలో నిలిచిపోయేలా

చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్లు పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించినున్నట్లు తెలిపారు.


**VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)**

**'E' Procurement Notice No.12/VMC/CDB/2025-26, Dt.20-06-2025**

Roads, Pipe lines, Toilets, I rain, Culvert, Water supply, repairs, Insurance to VMC Vehicles(Box Tender) (Total 82 works)-Est. Amount Rs.1644.19 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.

S/d- COMMISSIONER

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## నాగార్జున అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్



'కూలీ', 'కుబేర' చిత్రాలతో కింగ్ నాగార్జున ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. మరి తదుపరి కింగ్ చేయబోయే సినిమాలేంటి? వందవ సినిమా విషయంలో ఎన్నో సస్పెన్స్ లున్నాయి? అది లాక్ అయిందా? లేదా? ఇలాంటి ఎన్నో సందేహాలున్నాయి. తాజాగా వాటన్నింటికి నాగార్జున క్లారిటీ ఇచ్చేసారు. నాగార్జున వందవ చిత్రంతో తమిళ దర్శకుడు కార్తీక్ తో ఉంటుందని నిర్ధారించారు. ఈ సినిమా కథ ఎలా ఉంటుంది? పాత్ర ఎలా ఉంటుంది? అన్నది తర్వాత చెబుతానన్నారు. అలాగే ఈ చిత్రాన్ని సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ లో నిర్మిస్తామన్నారు. అతి త్వరలోనే ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందన్నారు. ఇది కాకుండా ఇతర సినిమాల విషయానికి వస్తే సితార ఎంటర్ టైన్ మెంట్స్ లో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో కమిట్ మెంట్లు ఉన్నాయన్నారు. అయితే వాటికి దర్శకులు, కథలు ఇంకా ఫైనల్ కాలేదన్నారు. ప్రస్తుతం వాళ్లంతా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు సంస్థలే కాకుండి మరికొన్నింటిలోనూ కమిట్ మెంట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే బాలీవుడ్ లో 'బ్రహ్మాస్త్ర 2' ఉంటుందని ..అందులో నాగార్జున పాత్ర ఉంటుందని దర్శకుడు ఆయాన్ ముఖర్జీ తనకు చెప్పినట్లు నాగార్జున రివీల్ చేసారు. ప్రస్తుతం ఆయాన్ 'వార్ 2'లో బిజీగా ఉన్నాడని..అది పూర్తయిన తర్వాత 'బ్రహ్మాస్త్ర 2 'అప్ డేట్ వస్తుందన్నారు. అవన్నీ పక్కన బెడితే నాగార్జున 100వ చిత్రం ఇదే ఏడాది ఉంటుందని క్లారిటీ వచ్చేసింది. 'నా సామి రంగ' తర్వాత కింగ్ సోలో చిత్రం కమిట్ అవ్వక పోవడంతో 100వ సినిమా ఇంకెప్పుడు చేస్తారని అక్కినేని అభిమానుల్లో నిరుత్సాహం కనిపించేది.

## పులితో ఉపాసన రామ్‌చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల కుమార్తె క్లీంకార ఎప్పటికప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటూ వస్తోంది. ఆమె రెండో పుట్టినరోజును జరుపుకుంటోంది. ఈ సందర్భంగా, ఆమె జీవితంలో మెమరబుల్ మూమెంట్ చోటుచేసుకుంది. గత సంవత్సరం హైదరాబాద్ జూ పార్క్‌కు వెళ్లిన సమయంలో, రామ్ చరణ్, ఉపాసనా, చిన్నారి క్లీంకార ఒక నవజాత తెల్ల బంగాళా పులి పిల్లను చూశారు. ఆ ప్రత్యేక క్షణాన్ని గుర్తుగా ఉంచుతూ, జూ అధికారులు ఆ పులి పిల్లకి 'క్లీంకార ' అనే పేరు పెట్టారు. ఇది వారి కుటుంబం జీవుల పట్ల చూపించే ప్రేమకు ఒక చిహ్నంగా నిలిచింది. తన రెండో పుట్టినరోజు సందర్భంగా, క్లీంకార మొదటిసారిగా తన పేరును కలిగి ఉన్న తెల్ల పులిని ప్రత్యక్షంగా చూసింది. ఆ చిన్నారి, తెల్లటి పులిని మైమరచి చూడటాన్ని చూసి అందరూ ఆనందపడ్డారు. ఇది చిన్నారి కన్నులలో ఆశ్చర్యం, ప్రకృతితో కలిసిపోయే అనుబంధాన్ని గుర్తు అరుదైన క్షణంగా నిలిచింది. జంతువుల పట్ల సహానుభూతి, ప్రేమను ఎప్పుడూ చూపిస్తూ ఉండే రామ్ చరణ్, ఉపాసనా అధికారికంగా ఆ పులిని దత్తత తీసుకున్నారు. హైదరాబాద్ జూ కు వారు అందిస్తున్న మద్దతు, జంతు సంరక్షణ పట్ల వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## త్రివిక్రమ్ ఛాన్స్ కోసం వెయిటింగ్

వేణు హీరోగా కె.విజయభాస్కర్ రూపొందించిన రొమాంటిక్ కామెడీ డ్రామా %-%స్వయంవరం%-%. ఇందులో లయ హీరోయిన్‌గా నటించింది. ఇదే ఆమెకు హీరోయిన్‌గా ఫస్ట్ మూవీ. 1999లో విడుదలై ఈ సినిమా అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచి హీరో వేణుకు, హీరోయిన్‌గా లయకు మంచి పేరు తెచ్చి పెట్టింది. హీరోయిన్‌గా లయకు మరిన్ని అవకాశాల్ని తెచ్చి పెట్టిన ఈ మూవీకి త్రివిక్రమ్ రైటర్. కె. విజయభాస్కర్ డైరెక్షన్‌తో పాటు స్క్రీన్‌ప్లే సమకూరిస్తే త్రివిక్రమ్ స్టోరీ, డైలాగ్స్ అందించాడు. రైటర్‌గా ఆయనకిది ఫస్ట్ మూవీ. ఆ తరువాత చాలా సినిమాలకు రైటర్‌గా తనదైన మార్కు సంభాషణలు, స్టోరీలు అందించిన త్రివిక్రమ్ నువ్వే నువ్వేతో దర్శకుడిగా మారడం, ఆ తరువాత వెనుదిరిగి చూసుకోకుండా వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకోవడం తెలిసిందే. త్రివిక్రమ్ కథ, మాటలు అందించిన స్వయంవరం సినిమాతో హీరోయిన్‌గా పరిచయమై టాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న లయ టాటా బిర్లా మధ్యలో లైలా తరువాత సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టేసి 2006లో పెళ్లి చేసుకుంది. అమె రికా వెళ్లి అక్కడే సెటిలైంది. మధ్యలో భ్రమలోకం టు యమలోకం వయా భూలోకం, అమర్ అక్బర్ ఆంటోనీ వంటి సినిమాల్లో అతిథి పాత్రల్లో మెరిసినా టాలీవుడ్‌లో పూర్తి స్థాయి పాత్రల్లో కనిపించ లేదు. మళ్లీ ఇంత కాలానికి లయ తెలుగు సినిమాల్లో రీఎంట్రీ ఇస్తోంది. నితిన్ నటించిన తమ్ముడు సినిమాతో లయ రీఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీ జూలై 4న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఓ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ 23 ఏళ్ల క్రితం నాటి తొలి సినిమా అనుభూతల్ని పంచుకుంది. అప్పట్లో చూడ్డానికి చదువు కున్న వాడిలా ఉండే త్రివిక్రమ్ సినిమాల్లోకి ఎందుకు వచ్చాడా? అని అనుకునేదట. అయితే ఇప్పుడు ఆయన టాప్ డైరెక్టర్ కావడం తనని ఆశ్చర్యానికి గురి చేస్తోందని చెప్పుకొచ్చింది. రచయితగా త్రివిక్రమ్ రాసిన తొలి డైలాగ్‌లు పలికే అదృష్టం తనకే దక్కిందన్న లయ ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో అవకాశం ఇస్తే మరో సారి తనతో కలిసి పని చేయడానికి తాను సిద్ధమని చెబుతోంది.



## వీరితో నవ్వుల ఫీస్ట్



విక్టరీ వెంకటేష్‌తో అనిల్ రావిపూడి తెరకెక్కించిన కామెడీ ఫ్యామిలీ డ్రామా 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించడంతో అనిల్ టాలెంట్ కు, వెంకీ కామెడీకి మెచ్చి ఊహించిన విధంగా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిపి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించారు. వెంకీ కామెడీ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సీరియస్ సినిమాలకు మించి కామెడీని పండించడంలో వెంకీ శైలి ప్రత్యేకం. వెంకీతో పాటు మెగాస్టార్ కామెడీ టైమింగ్ మామూలుగా ఉండదన్నది అందరికి తెలిసిందే. వీరిద్దరు కలిస్తే నవ్వుల జాతరే. దాన్ని డైరెక్టర్ అనిల్ రావిపూడి నిజం చేయబోతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్ బస్టర్ తరువాత అనిల్ రావిపూడి తన తదుపరి మూవీని మెగాస్టార్ చిరంజీవితో చేస్తున్నవిషయం తెలిసిందే. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని ఓ 'లాఫ్టర్ రైడ్'గా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ వీడియోలతో సినిమాపై అంచనాల్ని పెంచేసిన అనిల్ రావిపూడి మరో సర్‌ప్రైజ్‌కు రెడీ అవుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. 'సంక్రాంతికి వస్తున్నాం'తో వింటేజ్ వెంకీని పరిచయం చేసిన అనిల్ తాజా మూవీతో చిరుని సరికొత్తగా ప్రజెంట్ చేస్తే నవ్వులు పూయించబోతున్నాడట. ఇందు కోసం వెంకటేష్ చేత ఓ కీలకమైన క్యారెక్టర్‌ని చేయించాలని ప్లాన్ చేశాడని, ఇప్పటికే వెంకీని కూడా ఒప్పించాడని ఇన్ సైడ్ టాక్. ఇప్పటి వరకు టీమ్ ముస్సోరీలో షూటింగ్ చేసింది. దీంతో సెకండ్ షెడ్యూల్ పూర్తయిందట. త్వరలో హైదరాబాద్‌లో మూడవ షెడ్యూల్‌ని ప్రారంభించబోతున్నారు. ఈ షెడ్యూల్‌లోనే విక్టరీ వెంకటేష్ అడుగుపెడతారని తెలిసింది. ఇందులో సెకండ్ హీరోయిన్‌గా కేథరిన్ నటిస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్, డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు తన మ్యూజిక్‌తో బ్యాక్ బోన్‌గా నిలిచిన భీమ్స్ ఈ మూవీకి కూడా సంగీతం అందిస్తున్నాడు.

## టాలీవుడ్‌లో షారూక్



బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ తో టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థమైత్రీ మూవీ ఓ సినిమాకు ఒప్పందం చేసు కుంటుందని కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోన్న సంగతి తెలిసిందే. షారుక్ ఖాన్ కు అడ్వాన్స్ గా కొంత మొత్తాన్ని చెల్లించినట్లు వినిపిస్తుంది. మైత్రీ సంస్థ విషయంలో షారుక్ కూడా అంతే పాజిటివ్ గా ఉన్నారని వార్తలొస్తున్నాయి. తాజాగా ఇద్దరి మధ్య ఈ డీల్ కుదిరినట్లు మరోసారి మీడియాలో ప్రచారం ఊపందుకుంది. మైత్రీ సంస్థ నిర్మించిన 'పుష్ప' పాన్ ఇండియాలో సాధించిన విజయం...ఆ సినిమా పబ్లిసిటీకి షారుక్ ఖాన్ ఫిదా అయ్యారుట. ఈ సంస్థలో సినిమా చేస్తే బాగుంటుందని షారుక్ ఖాన్ కూడా అన్ని రకాలుగా పాజిటివ్ గా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఇదే నిజమైతే సౌత్ లో ఎంట్రీకి ఇదే సరైన సమయంగా ఆయన భావి స్తున్నట్లే. హిందీ మార్కెట్ పరంగా షారుక్ ఖాన్ పెద్ద స్టార్. విదేశాల్లో సైతం మార్కెట్ ఉన్న నటుడు. కానీ సౌత్ లో అంత ప్రభావం లేదు. షారుక్ సినిమాలు తమిళనాడు లో కొన్ని ఆడుతుంటాయి. కానీ మిగతా చోట్ల అంత ప్రభావం ఉండదు. తెలుగు సినిమా పాన్ ఇండియా ని దాటి పాన్ వరల్డ్ ని రీచ్ అవుతోన్న సమ యంలో సౌత్ లో లాంచ్ అవ్వడానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే 'వార్ 2' తో హృతిక్ రోషన ఎంట్రీ ఇస్తున్నారు. ఇంది హిందీ సినిమా అయినా అందులో టాలీవుడ్ స్టార్ తారక్ హీరోకి ధీటుగా ఉండే పాత్ర పోషించడంతో? ఓ తెలుగు సినిమాలా ప్రమోట్ అవుతుంది. సరిగ్గా ఇదే స్ట్రాటజీతో షారుక్ కూడా సౌత్ ఎంట్రీ ప్లానింగ్ కనిపిస్తుంది. ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తారనే ప్రచారం ఉంది.

## 'బకాసుర రెస్టారెంట్' నుంచి సాంగ్ లాంచ్

పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ



సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'అయ్యో ఏమీరా ఈ జీవితం' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను బ్లాక్‌బస్టర్ మాస్ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. వికాస బడిస స్వరాలు సమాకూర్చిన ఈ పాటను ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆలపించాడు. ఈ సందర్బంగా దర్శకుడు మాట్లాడుతూ '' ఇదొక యూత్‌ఫుల్ సాంగ్. రాహుల్ సిప్లిగంజ్ తన స్వరంతో ఈ పాటకు మరింత వన్నె తెచ్చాడు. వికాస బడిస స్వరాలు ఆకట్టుకునే విధంగా ఉంటాయి. సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందిఅతి త్వరలో చిత్ర విడుదల తేదిని ప్రకటిస్తాం' అన్నారు.

## ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మధ్య సంఘర్షణ ఆసక్తికరంగా ఉండేలా 'వార్ 2'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'వార్2'. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో భాగంగా రూపొందుతోన్న ఈ ఆరవ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ చిత్రాలను రూపొందిస్తోన్న వైఆర్ఎఫ్ లేటెస్ట్ మూవీ వార్ 2 గురించి చిత్ర దర్శకుడు అయాన్ మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఇండియన్ సినిమాలో ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్, ఎన్టీఆర్ మధ్య సంఘర్షణ అనేది అందరినీ ఆకర్షించేలా కథను రూపొందించటంలో తాను ఎక్కువగా సమయాన్ని వెచ్చించినట్లు ఆయన పేర్కొన్నారు. అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ఇష్టపడిన వార్ సినిమాకు కొనసాగింపుగా ఫ్రాంచైజీని రూపొందించటం, దానిపై నాదైన ముద్ర వేయాలనుకుని కష్టపడటాన్ని ఓ పెద్ద బాధ్యతగా భావిస్తాను. వార్2 ను డైరెక్ట్ చేసేటప్పుడు నా తొలి చిత్రాన్ని డైరెక్ట్ చేసినట్లే భావించాను. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీలో మన సినిమా అనేది భాగమయ్యేలా చూసుకోవాలి. లేకపోతే ఆనందం ఉండదు. ఆల్ రెడీ బ్లాక్ బస్టర్ అయిన సినిమాను ముందుకు తీసుకెళుతున్నప్పుడు దానికంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. వారితో పాటు దేశంలోని ఇద్దరి సూపర్ స్టార్స్ ఫ్యాన్స్‌ను ఈ జర్నీలో భాగం చేయాలి. నిజాయతీగా చెప్పాలంటే ఓ దర్శకుడిగా ఇలాంటి భావనను కలిగించటానికి పూర్తిగా నిమగ్నమయ్యాను. ప్రేక్షకులకు ఓ సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా వార్2 చిత్రాన్ని రూపొందించాం. ఎన్టీఆర్, హృతిక్ మధ్య ఉండే సంఘర్షణ అనేది అందరికీ కనెక్ట్ అయ్యేలా కథను, అందుకు తగినట్టు యాక్షన్ సన్నివేశాలను రూపొందించాం. ఇండియన్ సినిమాలోని ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్ ఒకచోటికి చేరేలా వార్2 సినిమా చేసింది.





## 'కరుప్పు' పవర్ ఫుల్ టైటిల్ లుక్



సూర్య తన మాగ్నమోపస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ చసూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. తమిళ, తెలుగు, హిందీ చిత్ర పరిశ్రమలలో అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ చిత్రానికి 'కరుప్పు' అని టైటిల్ పెట్టారు. దర్శకుడు ఆర్జే బాలాజీ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ లుక్‌ను రిలీజ్ చేశారు. టైటిల్ పోస్టర్ పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది, సూర్య చేతిలో కత్తి పట్టుకుని, అతని వెనుక ఒక దేవత ఉన్నట్లుగా ఫెరోషియస్ అవతార్ లో కనిపించారు. సినిమా యాక్షన్‌తో నిండి ఉంటుందని, సూర్య వైల్డ్ పాత్రలో కనిపిస్తాడని పోస్టర్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది.

డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన చిత్రాల్లో కరుప్పు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. మంచి ఎంటర్‌టైనర్‌లను తీసే ఆర్జే బాలాజీ బడ్జెట్, విజన్. స్టార్ కాస్ట్ పరంగా కరుప్పుతో నెక్స్ట్ లెవల్ కి వెళున్నారు. రెండు దశాబ్దాల తర్వాత సూర్య, త్రిష కృష్ణన్ తిరిగి ఈ చిత్రంలో జోడిగా నటిస్తున్నారు. ఇద్దరూ తమ మునుపటి చిత్రాలతో పోలిస్తే భిన్నమైన మేకోవర్‌లో కనిపిస్తారు. ఈ చిత్రంలో ఇంద్రన్స్, నట్టి, స్వాసిక, అనఘ మాయ రవి, శివద, సుప్రీత్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

వైరల్ హిట్‌లు అందించే యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ కరుప్పు కి మ్యూజిక్ అందిస్తున్నారు. అనేక విజయవంతమైన చిత్రాలకు పని చేసిన జికె విష్ణు డీవోపీగా వర్క్ చేస్తున్నారు. కలైవానన్ ఎడిటర్. తమ అద్భుతమైన యాక్షన్ కొరియోగ్రఫీతో దేశం మొత్తాన్ని ఆకట్టుకున్న ముగ్గురు స్టంట్ కోఆర్డినేటర్లు అన్బరివ్, విక్రమ్ మోర్ ద్వయం, కరుప్పులో హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలను అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ అరుణ్ వెంజరమూడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044